POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 2

సంచిక 28

వార్షిక చందా 300/-రూ॥

www.akhbarbadrqadian.in

13 జులై 2017, 18 షవ్వాల్ 1438 హి.ఖ, 13 వఫా 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**అల్లాహ్‌తో అనుబంధమును పెంచుకొన్న వారినే అల్లాహ్ తన ఆశ్రయములో ఉంచుకొనును. అందుకే అల్లాహ్ వైపు పరుగెత్తుము. అతనికి వ్యతిరేకముగా నడుచుకొనకుము. అతని ఆదేశాలను పాటించుటలో అలసత్వంను వహించకుము. అతని దాసులపై నోటి ద్వారా లేదా చేతుల ద్వారా గాని ఏ విధముగా కూడ దౌర్జన్యము చేయకుము. దేవుని కోపం మరియు అతని శిక్షకు బయపడుము. ఇదే మోక్షానికి మార్గము.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

ఓ ధనికులారా! ఓ ప్రజా పాలకులారా! ఓ అధికారులారా! మీలో అల్లాహ్ పట్ల భయభ్రాంతులు గలవారు చాలా తక్కువ మంది గలరు. అతని మార్గములన్నియు సన్మార్గాముతోనే నిండియున్నాయి. అధికులు ప్రపంచ అధికారం కోసం, ప్రాపంచిక సంపద కోసం ప్రాకులాడిచున్నారు. వాటి సాధనలోనే జీవితంను ధార పోస్తున్నారు. మరణంను గూర్చి వారిలో ఏ మాత్రం చింతన లేదు. దేవుని పట్ల శ్రద్ధ చూపని, క్రమముగా నమాజ్ సల్పని ధనికుల మెడకు వారి సేవకుల, వారి కార్మికుల పాపములు చుట్టుకొనును. మద్యం సేవించు అధికారులందరి మెడలకు వారి క్రింది స్థాయి త్రాగుబోతు ఉద్యోగుల పాపములు చుట్టుకొనును. ఓ వివేకవంతులారా! ఈ ప్రపంచము శాశ్వతమైన నివాసం కాదని గ్రహిస్తూ మిమ్ములను మీరు చక్కదిద్దుకొనుము. ఏ కార్యములోను మీరు హద్దులు మీరకుము. మత్తు పధార్థములన్నింటిని విడనాడుము. కేవలం మద్యమే గాకా అఫ్యూన్, గంజాయి, చర్స్, బంగ్, తాటికల్లు మొ॥నవి కూడ మానవున్ని వినాశనమునకు గురి చేయును. అలవాటుగా సేవించు ప్రతి మత్తు పధార్థాము మానవుని మేథో శక్తిని నశింపజేయును. చివరికి ఎందుకు పనిచేయని విధముగా మార్చివేయును. అందుకే వాటిని పూర్తిగా వదిలి వేయుము. మీలో అధికులు మత్తు పధార్థాలను ఎందుకు సేవించెదరో నాకు అర్థం కావడం లేదు. మీలా మత్తు సేవించువారిలో ప్రతి సంవత్సరము కొన్ని వేల మంది దాని మూలముగా ఈ ప్రపంచమును వీడి విగతజీవులుగా మారుచున్నారు. ఇదియే గాకా వారికోసం ప్రళయదినపు శిక్ష అనునది మరొకటి వేచి యున్నది. సత్ప్రవర్తన గల మానవుల వలే మారండి, మీరు అధిక కాలం జీవించవలెను. దేవుని శుభములను కూడ పొందవలెను. హద్దులు దాటిన అతి విలాసవంతమైన జీవితమునకు అలవాటు పడడం కూడ ఒక దౌర్భాగ్యమే. అతి నీచమైన అలవాట్లకు బానిసాగా మారడం కూడ ఒక దౌర్భాగ్యమే. మంచి చెడుల విచక్షణను మరిచిపోవడం కూడ ఒక దౌర్భాగ్యామే. అల్లాహ్, అతని దాసుల పట్ల అతిగా నిర్లక్ష్యము వహించడం కూడ ఒక దౌర్భాగ్యాము గానే చెప్పుకొనవచ్చును. అల్లాహ్ హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించు విషయంలో ప్రతి ధనికుడు ఒక భిక్షకుడు యాచించునట్లుగా లేదా అంతకన్న ఎక్కువగా ప్రశ్నించబడును. మానవుడు ఎంతటి దురదృష్టవంతుడనగా, ఈ తాత్కాలిక జీవితంపై నమ్మకంను పెంచుకొని అల్లాహ్‌ను పూర్తిగా మర్చిపోయాడు. అంతేగాకా దేవుడు నిషేధించిన వాటిని ధర్మ బద్ధమైన వాటి వలె అతి దారుణముగా వాడకంలోకి తీసుకవస్తున్నాడు. ఆవేశంలో ఎదుటి వారిని దూషించడం, గాయ పర్చడం, హతమార్చడం కోసం కూడ సిద్ధమవుతున్నాడు. కామ వాంచలకు బానిసలై ఎంతో నీచమైన స్థాయికి దిగజారి హీనముగా ప్రవర్తిస్తున్నాడు. ఇలాంటి వారు నిజమైన ఆనందమును పొందలేరు. చివరికి వాటి అన్వేషణలోనే మరణించెదరు. ఓ మిత్రులారా! మీరు కొంత సమయం కోసమే ఈ ప్రపంచమునకు వచ్చినారు. అందులోని అధిక సమయం గడిచిపోయినది. అందుకే మీరు మీ సంరక్షునికి కోపమును తెప్పించకుము. ఒక ప్రభుత్వం మీపై ఆధికారం కల్గియున్నప్పుడు, మీ పట్ల ఆ ప్రభుత్వానికి కోపం వచ్చినచో అది మిమ్ములను అణిచివేయును. అలాంటిది, మీరు దేవుని కోపం నుండి ఎలా బయటపడుదురో ఒక్కసారి ఆలోచించుకొనుము. ఒకవేళ మీరు దేవుని దృష్టిలో నిష్టాపరులైనచో మిమ్ములను ఎవరు కూడ నాశనం చేయలేరు. అతడే స్వయముగా మిమ్ములను కాపాడును. మీ ప్రాణం తీయు అవకాశం కోసం ఎదురు చూస్తున్న శత్రువు కూడ మిమ్ములను ఏమి చేయలేడు. అతడే లేనిచో మీ ప్రాణాలను ఎవరు కాపాడలేరు. అప్పుడు మీరు శత్రువులకు భయపడుచూ, కష్టాలలో చిక్కుకొని జీవితం గడుపుచుందురు. మీ జీవితపు చివరి రోజులు బాధతో, ఆవేదనతో గడిచిపోవును. అల్లాహ్‌తో అనుబంధమును పెంచుకొన్న వారినే అల్లాహ్ తన ఆశ్రయములో ఉంచుకొనును. అందుకే అల్లాహ్ వైపు పరుగెత్తుము. అతనికి వ్యతిరేకముగా నడుచుకొనకుము. అతని ఆదేశాలను పాటించుటలో అలసత్వంను వహించకుము. అతని దాసులపై నోటి ద్వారా లేదా చేతుల ద్వారా గాని ఏ విధముగా కూడ దౌర్జన్యము చేయకుము. దేవుని కోపం మరియు అతని శిక్షకు బయపడుము. ఇదే మోక్షానికి మార్గము.

ఓ ఇస్లాం ధార్మిక వేత్తలారా! నన్ను తిరస్కరించుటలో తొందరపడకుము. మానవుడు త్వరగా అర్థం చేసుకోలేని ఎన్నో విషయాలు గలవు. ఒక విషయమును విని వెంటనే రద్దు చేయుటకు తొందర పడకుము. ఇది సత్యవంతుల లక్ష్యము కాదు. ఒకవేళ మీరు ఎలాంటి తప్పు చేయనిచో, కొన్ని హదీసుల భావాలను మీరు భిన్నముగా అర్థం చేసుకోకుండా ఉన్నచో న్యాయ నిర్ణేతగా అవతరించవలసిన మసీహ్ మౌవూద్ ఆగమనం వృధానే అగును కాదా!. మీ కన్న పూర్వం ఈ విషయంలో గుణపాఠం పొందిన వారు ఎందరో గలరు. ఆయినా కూడ మీరు వారి మార్గములోనే నడుస్తున్నారు. యూదులు అనుసరించిన విధానాలనే మీరు అనుసరిస్తున్నారు. అనగా, ఏ విధముగా మీరు హజ్రత్ ఈసా (అ) గారి రెండవ రాక కోసం ఎదురు చూస్తున్నారో ఆదే విధముగా యూదులు కూడ ఇల్యాస్ ప్రవక్త రెండవ రాకడ కోసం ఎదురు చూసేవారు. అంతేగాకా మసీహ్ రావడానికి ముందు ఆకాశంపైకి వెళ్ళిన ఇల్యాస్ ప్రవక్త మరల ప్రపంచమునకు తిరిగి వచ్చునని, ఇల్యాస్ ఆగమనం కన్న ముందు ఏ వ్యక్తి అయిన తనకు తాను మసీహ్ అని వాగ్దానం చేసినచో అతడు అసత్యవంతుడని కూడ వారు విశ్వసించేవారు. వారి ఈ విశ్వాసానికి ఆధారముగా కేవలం ప్రవచనాలనే కాకుండా, దైవ గ్రంథములో గల మలాకి ప్రవక్త ప్రతులను కూడ వారు సాక్ష్యముగా ప్రవేశపెట్టిరి. కాని హజ్రత్ ఈసా (అ) తనకు తాను స్వయముగా యూదుల వాగ్దాత మసీహ్‌నని ప్రకటణ చేసుకున్న సమయంలో కూడ తన ప్రకటణకు నిబంధనగా ఉన్న ఇల్యాస్ ప్రవక్త ఆకాశం నుండి క్రిందికి దిగి రాలేదు. ఈ విధముగా యూదుల సిద్ధాంతాలన్ని అసత్యముగా నిలిచినవి. చివరికి యూదుల అభిమతం మేరకు ఆకాశం నుండి శరీరంతో దిగి రావలసిన ఇల్యాస్ ప్రవక్త తన గుణగణాల రీత్యా, లక్షణాల రీత్యా ఏలియా ప్రవక్త రూపంలో అవతరించినారని భావించుకోసాగిరి. ఈ విషయాన్ని హజ్రత్ ఈసా (అ) స్వయముగా తెల్పిరి. అయినా కూడ మీరు మరల వారినే ఆకాశం నుండి దించుటకు ప్రయత్నిస్తున్నారు. కావున యూదులు మోసపోయినట్లుగా మీరెందుకు మోసపోవు చున్నారు. నేడు మీరు భావించినట్లుగా నాడు యూదులు భావించినారా? లేదా? అని ఒక్కసారి మీ దేశాలలో నివసిస్తున్న వేలాది మంది యూదులకు అడిగి చూడండి. ఏది ఏమైనప్పటికి ఈసా (అ) సత్యత కోసం ఏలియా ప్రవక్తను అవతరింప జేయకుండా ఇతర మార్గాన్ని ఎంచుకున్న ఆ దేవుడు మీరు అవతరింప జేయాలని చూస్తున్న ఈసా(అ) ను మీ కోసం ఎందుకు మరల అవతరింప జేయును. అతని సాంప్రదాయాన్ని మీరు వ్యతిరేకిస్తున్నారు. ఒకవేళ ఈ విషయంలో మీకు ఏదైన అనుమానం ఉన్నచో ఈ దేశములో నివసిస్తున్న ఎన్నో లక్షల మంది క్రైస్తవులు మీ ముందరే యున్నారు. వారికి అందించిన గ్రంథము కూడ వారి మధ్యలోనే యున్నది. రెండవ సారి రావలసిన ఏలియా ప్రవక్తయే యోహన్న ప్రవక్తయని హజ్రత్ ఈసా (అ) తెల్పినాడా? లేదా? ఒక్కసారి వారినే అడిగి చూడండి. సత్యము మీకే తెలుస్తుంది. అంతేకాదు కేవలం యహాయా అనే పదాలు ఉచ్చరించి హజ్రత్ ఈసా (అ) వారి చిరకాల స్వప్నాన్ని మట్టిలో కలిపెను. ఒకవేళ నేడు ఈసా ప్రవక్తయే ఆకాశం నుండి తప్పక దిగి రావలసి యున్నదని భావించి వచ్చినచో ఈ చర్యయే వారు సత్యులు కాదని నిర్ధారించును. ఎందుకనగా ఆకాశం నుండి అవతరించడం దైవ సాంప్రదాయమైనప్పుడు మరి ఇల్యాస్ ప్రవక్త ఆకాశం నుండి ఎందుకు దిగి రాలేదు?. అతని స్థానంలో యహాయానే వచ్చినాడని ఎందుకు కథనాలు అల్లినారు. వివేకవంతులు ఆలోచించవలసిన విషయం ఇది.

(కిస్తియే నూహ్, రుహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 73)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం: -**

## ఒకే వేదికపై మూడు తలాక్‌ల ధార్మిక వాస్తవికత మరియు మహిళల హక్కులు.

ఒక సంవత్సర కాలము నుండి మూడు తలాక్‌ల అంశంపై దేశంలో అలజడి చెలరేగుచున్నదనే విషయం పాఠకులకు స్పష్టముగా తెలుసు. రకరకాల వాధనలు వినిపిస్తున్నాయి, టీ.విలో వాధనలు, ప్రతి వాధనల యుద్ధం చెలరేగుచున్నది. ఇలాంటి పరిస్థితులలో ధార్మిక పరిజ్ఞానం లేని సామాన్య ప్రజల హృదయాలలో చివరికి ఈ మూడు తలాక్‌ల విషయములో సరైన ధార్మిక దృక్పథం ఏమిటి?, పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హదీసుల కోణంలో మూడు తలాక్‌ల వాస్తవమేమిటి? అనే ప్రశ్నలు తలెత్తుచున్నవి.

ఈ విషయంలో జమాఅత్ అహ్మదియ్య అభిమతంను అనగా పవిత్ర ఖుర్‌ఆన్ మరిము హదీస్‌ల దృష్ట్యా సరైన ఇస్లాం అభిమతం ఏమిటి? అనే విషయంను తెల్పుటకు ముందు ఈ అంశంపై దేశంలో నెలకొన్న పరిస్థితులను గూర్చి సంక్షిప్తముగా చర్చించుకోవడం చాలా ప్రయోజనకరమని భావిస్తున్నాము.

ముందుగా తెలుసుకోవలసిన విషయమేమనగా, ట్రిబుల్ తలాక్ విషయంలో సుప్రీంకోర్టులో ఎన్నో వ్యాజ్యములు కొనసాగుచున్నవి. జైపూర్‌కు చెందిన ఆఫ్రీన్ రహ్మాన్, కాషి పూర్, జిల్లా ఊదం నగర్, ఉత్తరఖండ్‌కు చెందిన సాయిరా బాను, రాంపూర్ యూ.పికి చెందిన గుల్షన్ పర్వీన్, బిహార్ కు చెందిన ఇష్రత్ జహాఁ, సహరన్ పూర్ యూపి కి చెందిన అతియ సాబ్రి మొ॥ వారు ట్రిబుల్ తలాక్‌ను ప్రశ్నిస్తూ సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేయడం జరిగినది. ఈ పిటీషన్‌ల పరంపర కాషి పూర్, ఉత్తరఖండ్‌కు చెందిన సాయిరా బానుకు ఆమే భర్త గత సంవత్సరము ట్రిబుల్ తలాక్ ఇవ్వడంతో ట్రిబుల్ తలాక్ మరియు నిఖా-ఏ- హలాల ను ప్రశ్నిస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలు చేయడంతో ప్రారంభమైనది.

జూన్ 2016 ఆర్. ఎస్. ఎస్ యొక్క ఉపశాఖ " రాష్ట్ర వాది ముస్లిం మహిళ సంఘ్" కూడ సుప్రీంకోర్టులో ఒక అభ్యర్ధనను దాఖలు చేసినది. ముస్లిం పర్సనల్ లాను చట్టపరధిలోకి తీసుకరావాలని ఆ అభ్యర్ధనలో పేర్కొనడం జరిగినది. బహుభార్యత్వంను, ట్రిబుల్ తలాక్ ఆచారాలను పూర్తిగా బహిష్కరించాలని కూడ ఆ అభ్యర్ధనలో కోరడం జరిగినది.

సుప్రీంకోర్టు కూడ ట్రిబుల్ తలాక్‌ను మానవ హక్కుల పరిరక్షణలో భాగంగా అన్ని కోణాలలో పరిశీలించి తగిన తీర్పును వెలువడించెదమని తెల్పినది. అంతేగాకా ఈ సమస్యను ఎంతో సున్నితమైన సమస్యగా భావిస్తూ, ఆ సమస్యను 5గురు సభ్యులు గల న్యాయమూర్తుల ఒక కమిటికి అప్పగించినది. ఆ 5గురు న్యాయమూర్తులు 5 రకాల ధర్మాలకు చెందినవారు. వారి నామములు ఇలా గలవు. 1) చీఫ్ జస్టిస్ జగదీష్ సింగ్ కెహర్ (సిక్కు) . 2) కోరియన్ జోసఫ్ ( క్రైస్తవ ధర్మము), 3) ఆర్.ఎఫ్. నరేమన్ (పార్శి ధర్మము), 4) యు.యు లలిత్ (హిందు ధర్మము), 5) అబ్దున్నజీర్ (ముస్లిం).

పాఠకులు తెలుసుకోవలసిన మరో విషయము ఏమిటనగా నేడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడ ట్రిబుల్ తలాక్‌ను వ్యతిరేకిస్తున్నది. కేంద్రీయ న్యాయ శాఖ మంత్రి శ్రీ రవి శంకర్ ప్రసాద్ గారు ప్రభుత్వం ట్రిబుల్ తలాక్‌పై ఏదైనా గట్టి నిర్ణయమును తీసుకోగలదని తెల్పుచూ, ప్రభుత్వం ధర్మమును గౌరవిస్తుంది. కాని ఆరాధనలు, దురాచారాలు రెండు ఒకదానితో మరొకటి కలసి కొనసాగలేవని కూడ తమ అభిప్రాయమును చెప్పకనే చెప్పుకొచ్చిరి. కొన్ని రోజుల క్రితం యూ.పి లో జరిగిన ఎన్నికలలో బీ.జే.పి పార్టీ ట్రిబుల్ తలాక్ సమస్యను తమ మోనిఫెస్ట్‌లో కూడ చేర్చినది. పైగా ఎన్నికల ప్రచార సభలలో ట్రిబుల్ తలాక్ విషయంలో తమ తమ అభిప్రాయాలను వెల్లడించాలని కాంగ్రెస్ మరియు సమాజ్ వాది పార్టీలకు చాలెంజ్ కూడ ఇవ్వడం జరిగినది.

ట్రిబుల్ తలాక్ ఆచారమును వ్యతిరేకిస్తున్న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో నాలుగు ప్రశ్నలను లేవనెత్తినది.

1) ధార్మిక స్వేచ్ఛ పేరుతో కొనసాగుచున్న ట్రిబుల్ తలాక్, హలాల, బహుభార్యత్వపు ఆచారములకు చట్టము ప్రకారము అనుమతిని ఇవ్వవచ్చునా? లేదా?.

2) సమానత్వం, గౌరవంగా జీవనం కొనసాగించడం, ధార్మిక స్వేచ్ఛ హక్కులలో దేనికి ప్రథమ స్థానమును కేటాయించవలెను.

3) పర్సనల్ లా ను ఆర్టికల్ 13 ప్రకారము చట్టముగా స్వీకరించవచ్చునా? లేదా?.

4) నిఖా, ట్రిబుల్ తలాక్, హలాల, బహుభార్యత్వం వీటిని ఆమోదిస్తూ భారతదేశం చేసిన సంతకం అంతర్జాతీయ్య న్యాయ వ్యవస్థ ప్రకారం సరైనదేనా?.

దీనికి బదులుగా ట్రిబుల్ తలాక్, హలాల, బహు భార్యత్వంపై భారత దేశ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఆధారాలతో కోర్టుకు సమర్పించాలని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని కోరడమైనది. అందుకు ప్రభుత్వం ట్రిబుల్ తలాక్ ఆచారానికి వ్యతిరేకముగా, ట్రిబుల్ తలాక్ ఆచారము ముస్లిం మహిళల మనోధైర్యం ను దెబ్బ తీసినట్లుగా ఉన్నందున దానిని రద్దు చేయాలని తన నిర్ణయమును సమర్పించినది. అంతేగాకా ట్రిబుల్ తలాక్ వలన ముస్లిం మహిళల గౌరవం, సమాజిక స్థాయికి భంగం కల్గుతుందని, ఫలితముగా ముస్లిం మహిళలకు లభించిన ప్రాథమిక హక్కులు హరించుకపోతాయని విన్నవించినది. ట్రిబుల్ తలాక్‌ను కేవలం ఒక సమాజిక దురాచారముగా చూపిస్తూ దాని వలన ముస్లిం మహిళలు ఇతర వర్గాలకు చెందిన స్త్రీ, పురుషుల ముందు తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, వాస్తవానికి దేశం మొత్తములో ముస్లిం మహిళలు 8 శాతం ఉన్నప్పటికి ట్రిబుల్ తలాక్ వలన ఏర్పడిన భయందోళనతో దేశం మొత్తము అభద్రత భావమునకు గురి అవుచున్నదని ఒక నివేధకను కూడ సమర్పించినది.

ఆ తరువాత అక్టోబర్ 7, 2016వ తేదిన లా కమీషన్ ఆఫ్ ఇండియా యొక్క అధ్యక్షులు డాక్టర్ జస్టిస్ బి. ఎస్ చౌహాన్ పూర్వపు సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా న్యాయమూర్తి గారు 16 ప్రశ్నలతో కూడిన ఒక ప్రశ్న పత్రంను విడుదల చేసిరి. అందులో ట్రిబుల్ తలాక్, బహుభార్యత్వం, పోషణ, పెంపకం, ఆస్థి పంపకాల విషయంలో లెవనెత్తిన ప్రశ్నలకు ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించాలని నిశ్చయించుకొని పనిని ప్రారంభించినది. ఇందుకోసం వారు 45 దినములను కేటాయించిరి.

ప్రశ్నల కన్న ముందు ఆర్టికల్ 44ను ఆధారం చేసుకొని దేశం మొత్తంలో ఒకే విధమైన న్యాయ వ్యవస్థను అమలు చేయాలని లా కమీషన్ సలహా ఇచ్చినది. న్యాయ వ్యవస్థ ఇచ్చిన సలహా మేరకు ప్రభుత్వం లా కమీషన్‌ను ఈ విషయంలో తగిన చర్యలు ప్రారంభించమని ఆదేశించినది. అందుకు ఈ ప్రశ్న పత్రం ద్వారా ప్రభుత్వం దేశమంతట ఒకే న్యాయ వ్యవస్థను అమలు చేయుటకు ఒక ప్రయోజనకరమైన చర్చ జరుపుటకు సిద్దముగా ఉన్నదని లా కమీషన్ మరోవైపు ప్రకటణ చేసినది.

ఇక ప్రశ్న పత్రం గూర్చి తెల్పదలచినచో ప్రతి ప్రశ్నకు వారే స్వయముగా రెండు నుండి మూడు సమాధాలను ఇస్తూ వాటిలో ఒక సమాధానంను ఎంచుకొమ్మని సూచించిరి. పైగా అధిక ప్రశ్నలకు వారు అవును, కాదు లలో సమాధానం ఇవ్వమని కూడ సూచించిరి. కొన్ని ప్రశ్నలకు వివరణలతో కూడిన సమాధానం కోసం రెండు మూడు వరసలను వదిలిరి. ఉదా॥ 4వ ప్రశ్నను ఈ విధముగా ప్రశ్నించిరి.

4. will uniform civil code or condification of personal law and customary practices ensure gender equality?. a. Yes b. No

అనగా ఒకే న్యాయ వ్యవస్థను లేదా పర్సనల్ లా ను కొనసాగించినచో ధార్మిక ఆచార వ్యవహారలలో, స్త్రీ , పురుషుల మధ్య సమానత్వం కొనసాగునా?.

5. Should the uniform civil code be optional?. a. Yes b. No

అనగా దేశమంతట ఒకే న్యాయ వ్యవస్థ ఉండాలా? వద్దా?.

అంతేగాకా ప్రభుత్వం వైవాహిక జీవనంలోని 7 వ్యవహారాలలో ఒకే న్యాయ వ్యవస్థను అమలు చేయ బోవుచున్నది. 1) వివాహం, 2) విడాకులు, 3) దత్తత తీసుకోవడం, 4) పిల్లల ఆలనా, పాలనా. 5) పోషణ, పెంపకం 6) వారసత్వ సంపధ, 7) ఆస్థి పంపకం.

లా కమీషన్ ఆఫ్ ఇండియా ఈ ప్రశ్న పత్రము విడుదల చేయడంతో దేశంలో రాజకీయ అనిశ్చితి నెలకొనడం ప్రారంభించినది. రకరకాల వాధనలు తెర మీదికి రావడం జరిగినవి. ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆ ప్రశ్న పత్రమును ఖండించినట్లు ప్రకటిస్తూ, ఆ ప్రశ్న పత్రములో ఉన్న ప్రశ్నలన్ని పక్షపాతముతో తయారు చేసినదని, వీటి ద్వారా ప్రభుత్వం మనపై సివిల్ కోడ్‌ను బలవంతముగా మోపుటకు ప్రయత్నిస్తున్నది కావున ఆ ప్రశ్నలకు ఎవ్వరు సమాధానం ఇవ్వకూడదని హెచ్చరించినది.

మీరందరు తెలుసుకోవలసిన మరో ముఖ్యమైన విషయమేమనగా, ట్రిబుల్ తలాక్‌కు వ్యతిరేకముగా సుప్రీంకోర్టులో అభ్యర్ధనను సమర్పించిన వారిలో ముస్లిం పర్సనల్ లా బోర్డ్ కూడ ఉన్నది. కాని సుప్రీం కోర్టు అడిగిన ప్రశ్నలకు ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఈ విధముగా చాలా దీటుగా సమాధానం ఇచ్చినది. ధర్మ శాస్త్ర రూపకల్పన పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హదీస్‌ల ఆధారముగా చేయబడినందున అందులో ఎలాంటి మార్పులు చేర్పులకు అవకాశం ఉండదు. వాటిని చట్టముగా భావించాలా? వద్దా? అనే విషయము నిర్ణయించే హక్కు సుప్రీంకోర్టుకు లేదు. మరల బోర్డ్ తన వాధనలను వినిపిస్తూ సమాజ సంస్కరణ, జాతి సంస్కరణ పేరుతో ముస్లిం పర్సనల్ లా లో మార్పులు చేర్పులు చేయాలని చూడడం భావ్యం కాదని ఖచ్చితముగా తెల్పుచూ, ఈ వ్యాజ్యమును ఇంతటితోనే కొట్టి వేయాలని విన్న వించుకున్నది. అంతేగాకా పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హదీస్‌ల ప్రకారం ట్రిబుల్ తలాక్ సరైనదేనని, కాని నేడు ఆచరణలో ఉన్న హలాల మాత్రం సరైనది కాదని, ట్రిబుల్ తలాక్ విషయంలో ఇతర దేశాలు అనుచరిస్తున్న విధానాన్ని ప్రమాణికముగా తీసుకోరాదని కూడ తేల్చి చెప్పినది.

(రాబోవు సంచికలో)

# జుమా ప్రసంగము

దైవభీతి అనగా కేవలం ఆరాధనలు చేయడం లేదా దేవుని హక్కులను చెల్లించడమే కాదని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి: "దైవభీతి అనగా వారి ప్రవర్తనల ప్రామాణికము ఉన్నతముగా యుండవలెను, మరియు వారు తమ ఉత్తమ ప్రవర్తలన ద్వారా ఇతరులను పుణ్య, నిష్టాపరతతో ప్రభావితం చేయడం".

ఒకవేళ శత్రువు దూషించినను, సమాధానముగా అతనిని దూషించకుండా సహనమును పాటించవలెను అని తెల్పుటయే ఈ ఆదేశము యొక్క లక్ష్యము. ఫలితముగా శత్రువు మీ ప్రాముఖ్యతను గుర్తించి అతడే స్వయముగా పాశ్చాత్తాపము నొందును, మౌనము వహించును. మీరు అతనికి ఇవ్వవలసిన శిక్ష కంటే ఈ శిక్షయే పెద్దది.

" ప్రథమముగా ప్రవర్తనలు మానవున్ని సంపూర్ణ మానవులుగా తీర్చిదిద్దవలెను. ప్రవర్తలనగా కేవలం మృదువుగా వ్యవహరించడము మాత్రమేనని ఎవరు ఊహించకూడదు. ఖల్క్ మరియు ఖుల్క్ రెండు వేరు వేరు పదాలు. ఇవి రెండు విభిన్న భావాలను కల్గినవి. ఖల్క్ అనగా బాహ్య జననం. ఉదా॥ చెవి, ముక్కు చివరికి తల వెంట్రుకలు కూడ ఖల్క్ లోకే వచ్చును. ఖుల్క్ అనగా అంతర్గత జననం. అనగా మనవునిలో, మానవేతరులలో గల అంతర శక్తులన్ని ఖుల్క్ అనబడును. తుదకు తెలివి, ఆలోచన మొదలగు శక్తులన్ని ఖుల్క్ అనబడును. "

కొందరు చాలా ధాన ధర్మాలు చేయుదురు. కాని వెంటనే వారు ఆవేశంనకు లోనగుదురు. మరి కొందరు మృదు స్వాభావం గలవారు గలరు కాని, వారు చాలా లోభితత్వం కల్గి యుందురు. మరి కొందరు ఆవేశంలో కర్రతో ఇతరులను చితకబాది గాయపర్చెదరు. కాని వారిలో వినయం, వినత్ర పేరుకు కూడ కనిపించదు. మరి కొందరిలో వినయం, విధేయత అవసరానికి మించి ఉంటుంది కాని వారిలో ధైర్యం ఏ మాత్రం ఉండదు.

మానవుడు కష్టపడనంత వరకు, దుఆలతో ప్రయోజనం పొందనంత వరకు హృదయంలో ఏర్పడిన చెడు దూరం కాదు. అందుకే అల్లాహ్ తాలా ఈ విషయమును ఈ విధముగా తెల్పినాడు, **ఇన్నల్లాహ్ లా యుఘ్యైరూ మా బి ఖౌమిన్ హత్తా యుఘ్యైరూ మా బి అన్ఫుసికుం** (అర్రాద్: 12). అనగా ఏదేని జాతిపై వచ్చిన అన్ని రకాల విపత్తులను, ఆపదలను ఆ జాతి ప్రజలు స్వయముగా వాటిని దూరం చేసుకొనుటకు ప్రయత్నించనంత వరకు అల్లాహ్ తాలా వాటిని దూరం చేయడు. వారు ధైర్యంను ప్రదర్శించనిచో, వారు వీరత్వంను చూపనిచో వారిలో మార్పు ఎలా సాధ్యమవుతుంది?. ఇది అల్లాహ్ తాలా యొక్క మార్పులేని సాంప్రదాయం.

ఒక వ్యక్తి తన పొరుగు వారికి తన నడవడికలో గతంలో అతడు ఎలా ఉండేవాడు, నేడు ఎలా ఉంటున్నాడు అనే మార్పును చూపునో అతడు ఒక అద్భుతమును చూసిన వాడగును. దాని ప్రభావం తన పొరుగు వారిపై చాలా గొప్పగా పడుతుంది. మనము ఏంత వరకు అభివృద్ధి చెందాము అని మన జమాఅత్‌పై కొందరు అభ్యంతరములు తెల్పుచున్నారు. మోసము, కోపం ఉక్రోశంనకు గురి అవుచున్నామని నిందలు వేయుచున్నారు. అలాంటి వారికిది సిగ్గు చేటు కాదా?.

ఒక వ్యక్తి ఎంతో శ్రేష్టమైనదని భావించి ఈ జమాఅత్ పరంపరలో చేరినప్పుడు ఏ విధముగానైతే ఒక సత్పురుషుడు తన తండ్రి నామమును నిలబెట్టుటకు ప్రయత్నించినట్లు, బైఅత్ పరంపరలో చేరువారు కూడ సత్పురుషులను పోలి యుండును. అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శ్రీమతులను విశ్వాసుల తల్లుగా పేర్కొనడం జరిగినది. ఈ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వాసులందరికి తండ్రి అని అర్థం. కన్న తండ్రి కుమారుడిని ఈ భువిపైకి తీసుక వచ్చును, బాహ్యా జీవితమును కారకుడగును. కాని ఆధ్యాత్మిక తండ్రి ఆకాశంపైకి తీసుక వెళ్ళును, అంతేగాకా జన్మ ఉద్ధేశము వైపు ప్రేరణ కల్పించును.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 09 జూన్ 2017 (09 ఎహ్‌సాన్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

హృదయాలలో దైవభీతిని సృష్టించుటయే రమజాన్ మరియు ఉపవాసముల ఉద్ధేశమని అల్లాహ్ తాలా తెల్పినట్లు నేను గత జుమా ప్రసంగములో ప్రస్తావించి యుంటిని. దీనిని పొందు పద్ధతులను గూర్చి నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పలు పంక్తులను వినిపించి యుంటిని. ఈ అంశమును మన హృదయాలలో నాటుటకు మరియు మన కర్మల ద్వారా, ప్రవర్తనల ద్వారా దీని ప్రముఖ్యతను బహిర్గతం చేయుటకు తగిన విధానాలను కూడ వారు సూచించిరి. ఎందుకనగా దైవభీతి లేనిచో దైవప్రీతిని ఆశిస్తూ చేయు ఏ పుణ్య కార్యము ఫలవంతము కాదు. ప్రతి వ్యక్తి సమయానుసారం ఏదో ఒక పుణ్య కార్యము తాత్కాలిక ఉత్సాహాముతో చేయును. కాని దైవభీతి ఉన్నప్పుడే వాటిని క్రమం తప్పకుండా ఆచరించగలడు.

దైవభీతి అనగా కేవలం ఆరాధనలు చేయడం లేదా దేవుని హక్కులను చెల్లించడమే కాదని తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లు తెల్పిరి: "దైవభీతి అనగా వారి ప్రవర్తనల ప్రామాణికము ఉన్నతముగా యుండవలెను, మరియు వారు తమ ఉత్తమ ప్రవర్తలన ద్వారా ఇతరులను పుణ్య, నిష్టాపరతతో ప్రభావితం చేయడం".

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 128)

ఒక విశ్వాసి యొక్క జీవిత లక్ష్యము ఏమిటి? అనే అంశంను తెల్పుచూ ఇట్లనిరి: స్వచ్ఛమైన ఇస్లాం బోధనల వాస్తవికతను ఎల్లప్పుడు బహిర్గతము చేస్తుండాలి. ఇది కేవలం దైవభీతిని అనుసరిస్తూ తమ ఉత్తమ ప్రవర్తనలను బహిర్గతం చేయడం ద్వారానే సాధ్యమవుతుంది. మరల వారిట్లు తెల్పిరి: " దైవభీతిలో అనేక రకాలు గలవు. గర్వము, అహంకారము, నిషిద్ధ ధన ప్రేమ నుండి దూరముండుట, దుష్ప్రవర్తనల నుండి దూరముండుట కూడ దైవభీతియే. మంచి ప్రవర్తలను వ్యక్త పర్చు వ్యక్తి శత్రువులు కూడ అతనికి మిత్రులగుదురు. అల్లాహ్ తాలా ఇట్లు తెల్పెను: "**ఇద్‌ఫహు బిల్లతి హియ అహసను**" ( అల్ మోమినీన్: 97) ( చెడుల నుండి దూరముండుట కూడ దైవభీతియే, మంచి ప్రవర్తలను వ్యక్త పర్చుట కూడ దైవభీతియే అనబడును. వీటి ద్వారా శత్రువు కూడ మిత్రుడిగా మారును) ఈ మార్గదర్శనము మనకు ఏమి బోధిస్తుంది? అనే విషయమును ఒక్కసారి ఆలోచించండి. ఒకవేళ శత్రువు దూషించినను, సమాధానముగా అతనిని దూషించకుండా సహనమును పాటించవలెను అని తెల్పుటయే ఈ ఆదేశము యొక్క లక్ష్యము. ఫలితముగా శత్రువు మీ ప్రాముఖ్యతను గుర్తించి అతడే స్వయముగా పాశ్చాత్తాపము నొందును, మౌనము వహించును. మీరు అతనికి ఇవ్వవలసిన శిక్ష కంటే ఈ శిక్షయే పెద్దది. సాధరణముగా చూసినచో ఒక అల్పుడు కూడ చిన్న విషయానికి హత్య చేయుటకు సిద్దమగును. కాని మానవ జన్మ ఉద్ధేశము, దైవభీతి లక్ష్యము ఇది కాదు. సత్ప్రవర్తన ఎంతటి గొప్ప ప్రతిభ అనగా దుష్ట మానవునిపై కూడ అది తన ప్రభావంను చూపును. ఒకరు ఎంత మంచి పలుకు పలికిరి,

"లుత్ఫు కున్ లుత్ఫు కే బేగాన షోద్ హల్కా బఘోష్"

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 81)

అనగా: కరుణామయుడైనచో అపరిచితుడు కూడ మిత్రుడగును.

తమ ప్రతి కర్మను దైవభీతికి అనుకూలముగా ఆచరిస్తూ ఉత్తమ ప్రవర్తలను వ్యక్త పర్చవలెనను ఈ చట్ట బద్ధమైన విషయమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను.

సత్ప్రవర్తనలు అనగా నేమి?, వాటి ఉద్దేశము ఏమిటి?. వాటి ప్రామాణిక స్థాయి ఎలా ఉండవలెను? అను విషయములను గూర్చి మరల వివరిస్తూ వారు ఇట్లు తెల్పిరి: " ప్రథమముగా ప్రవర్తనలు మానవున్ని సంపూర్ణ మానవులుగా తీర్చిదిద్దవలెను. ప్రవర్తలనగా కేవలం మృదువుగా వ్యవహరించడము మాత్రమేనని ఎవరు ఊహించకూడదు. ఖల్క్ మరియు ఖుల్క్ రెండు వేరు వేరు పదాలు. ఇవి రెండు విభిన్న భావాలను కల్గినవి. ఖల్క్ అనగా బాహ్యా జననం. ఉదా॥ చెవి, ముక్కు చివరికి తల వెంట్రుకలు కూడ ఖల్క్ లోకే వచ్చును. ఖుల్క్ అనగా అంతర్గత జననం. అనగా మనవునిలో, మానవేతరులలో గల అంతర శక్తులన్ని ఖుల్క్ అనబడును. తుదకు తెలివి, ఆలోచన మొదలగు శక్తులన్ని ఖుల్క్ అనబడును. "

మరల వారిట్లు తెల్పిరి: "ఖుల్క్ ద్వారా మానవుడు తన మానవత్వంను సరిచేసుకొనును. ఒకవేళ మానవునికి బాధ్యతలు లేనిచో అతడు మానవుడా? లేకా గాడిదా? అని పరీక్షించి చూడవలసి వచ్చును. ఖుల్క్‌లో వ్యత్యాసం కనిపించనిచో కేవలం రూపం మాత్రం మిగులును".

మరల వారిట్లు తెల్పిరి: "ఉదాహరణకు తెలివి లేనిచో అతనిని పిచ్చివాడని అందురు, కేవలం బాహ్యా రూపంలో మాత్రమే అతడు మానవుడిగా గుర్తింపబడుతాడు. కావున ప్రవర్తనలు అనగా దైవ ప్రీతిని ఆశించడం. ( ఈ ప్రవర్తనల యొక్క ఉదాహారణ మనకు హ్‌జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో విశేషముగా కనిపించును) కావున మనలోని ప్రతి ఒక్కరు ఆం హ్‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శవంతమైన జీవితంనకు అనుగుణముగా జీవించుటకు ప్రయత్నించాలి. ఈ ప్రవర్తనలు ప్రాథమిక సంస్కారములుగా నిలుచును. ఒకవేళ ఇవి కదలినచో వీటిపై నిర్మాణం చేపట్టలేము. ప్రవర్తనలు అనగా ఒక ఇటుకపై మరొక ఇటుకను పేర్చడం. ఒకవేళ ఒక్క ఇటుక క్రమం తప్పిన గోడ మొత్తము వంకరగా వచ్చును. ఒకరు ఎంతటి మంచి వాక్యము పలికిరి:

ఖుస్తే అవ్వల్ చూం నిదా ముఆమారే కజ్
త అసిర్ యామే రవ దీవారే కజ్

అనగా: ఒకవేళ తాపిమేస్త్రి మొదటి ఇటుకను వంకరగా ప్రారంభించినచో అతడు ఆకాశమంత ఎత్తు వరకు గోడను నిర్మించిన అది వంకరగానే ఉండును.

(మల్పూజాత్ సంపుటి 1, పుట 132.)

మరల వారిట్లు తెల్పిరి: "ఈ విషయాలను ఎంతో శ్రద్ధతో ఆలకించవలెను. నేను అనేకులను పరీక్షించి చూసాను. చాలా జాగ్రతగా వారిని అధ్యాయణం చేశాను. కొందరు చాలా ధాన ధర్మాలు చేయుదురు. కాని వెంటనే వారు ఆవేశంనకు లోనగుదురు. మరి కొందరు మృదు స్వాభావం గలవారు గలరు కాని, వారు చాలా లోభితత్వం కల్గి యుందురు. మరి కొందరు ఆవేశంలో కక్రతో ఇతరులను చితకబాది గాయపర్చెదరు. కాని వారిలో వినయం, వినత్ర పేరుకు కూడ కనిపించదు. మరి కొందరిలో వినయం, విధేయత అవసరానికి మించి ఉంటుంది కాని వారిలో ధైర్యం ఏ మాత్రం ఉండదు."

మరల ఆం హ్‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సుగుణాలను గూర్చి తెల్పుచూ ఇట్లనిరి: "అల్లాహ్ తాలా ఆం హ్‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాలను గూర్చి **ఇన్నక ల అలా ఖుల్కిన్ అజీం** అని తెలుపెను. అంతేగాకా వారు (స) తమ గుణగణాలన్నింటిని సమయానుకూలముగా ప్రదర్శించి వారు (స) తమకు తామే సాటిగా నిలిచిరి. వారి ఈ సుగణాలను ప్రతి విశ్వాసి తమ శక్తి మేరకు అనుసరించుటకు తప్పక ప్రయత్నించవలెను.

ఆం హ్‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇట్లనిరి: " ఒక సమయంలో వారు తమ విశిష్ట ప్రసంగాలతో ఒక వర్గాన్ని ఒక చిత్రపు రూపంలో చిత్రించిరి. మరొక సమయంలో వారు బాణాలు, ఖడ్గాలను చేత బూని యుద్ధ మైదానంలో వీరత్వంను ప్రదర్శించిరి. ధాన ధర్మాల విషయంలో చూసినచో వారు బంగారు కొండలను కూడ పంచిపెట్టిరి. జాలి గుణంలో చూసినచో వారు తమను హతమార్చుటకు వచ్చిన శత్రువును కూడ క్షమించి వేసిరి. మొత్తానికి ఆం హ్‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఉత్తమ ఆదర్శమును అల్లాహ్ తాలా మనకు చూపించిరి. వారి ఉదాహరణ ఒక పెద్ద కల్ప వృక్షము వంటిది. దాని నీడలో సేద తీరు ప్రతి బాటసారి దాని ప్రతి భాగం నుండి ప్రయోజనం పొందవచ్చును. దాని ఆకులు, దాని పూవులు, దాని చర్మము, దాని పండ్లు అన్ని ప్రయోజనకరమే".

మరల ఆం హ్‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖుల్క్ నుగూర్చి ఇట్లు తెల్పిరి: " యుద్ధంలో ఆం హ్‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంలో ఉన్నవాడే అందరి కన్న గొప్ప వీరుడుగా గుర్తింపబడేవాడు. ఎందుకనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో భయంకరమైన స్థానంలో ఉండి యుద్ధం చేసేవారు. సుభానల్లాహ్ వారి ఈ వీరత్వం ఎంత గొప్పది. మరొక సమయంలో వారి వద్ద ఖైసర్ మరియు కిస్రా రాజుల వద్ద లేనంతగా మేకల, గొర్రెల మందలు ఉండేవి. వారు వాటినన్నింటిని ఒక పేదవాడికి ధానం చేసిరి. ఒకవేళ వారి వద్ద లేనిచో వారు ఏ విధముగా ధానం చేసేవారు?. ఒకవేళ వారికి అధికారం లేనిచో వారు ఏ విధముగా మక్కా నగర అవిశ్వాసులను క్షమించి వదిలి వేసేవారు. ఆ అవిశ్వాసులు అనుచర వర్గంను, ఆం హ్‌జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఎన్నో రకాలుగా చిత్ర హింసలకు గురి చేసిరి. అలాంటి వారు తమ ముందు నిల్చినప్పుడు **లా తస్రీబా అలైకుముల్ యైమ్** అని వారందరిని క్షమించి వేసిరి. ఒకవేళ ఇలాంటి అవకాశం లభించనిచో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ఈ గుణగణాలను ఏ విధముగా ప్రదర్శించేవారు. వారిలోని ఏదేని ఒక్క గుణంమును అది కూడ క్రమ క్రమముగా వృద్ధి చెందుతూ పరిపూర్ణం కానిదై ఉన్నచో దానిని మీరు చూపగలరు".

( మల్పూజాత్ సంపుటి 1, పుట 132-134)

ఇదే సంపూర్ణమైన ఆదర్శము, ఈ ఆదర్శమునే అల్లాహ్ తాలా ప్రస్తావిస్తూ ఈ ప్రవక్త ఆదర్శమును ప్రతి ఒక్కరు తమ శక్తి సామర్థ్యం మేరకు అనుసరించుటకు ప్రయత్నించ వలెనని విశ్వాసులను ఆదేశించడమైనది. ఇందుకు చాలా వరకు శ్రమించవలసి యుండును. ఈ ఆదర్శమును మేము ఏ విధముగా అనుసరించగలమని ప్రశ్నించినచో సరిపోదు, ఇది అల్లాహ్ తాలా ప్రవక్త ఆదర్శం, ఎంతో శ్రేష్టమైన ఆదర్శం. దీనిని అనుసరించవలెనని అల్లాహ్ తాలా ఆదేశించినాడు. అల్లాహ్ తాలా ఆ ఆదర్శమును అనుసరించమని ఆదేశించినప్పుడు అందుకోసం మనము ఎంతగానో ప్రయత్నించ వలెను. ఈ విషయమును తెల్పుచూ మరల వారిట్లు తెల్పిరి: " మానవుడు కష్టపడనంత వరకు, దుఆలతో ప్రయోజనం పొందనంత వరకు హృదయంలో ఏర్పడిన చెడు దూరం కాదు. అందుకే అల్లాహ్ తాలా ఈ విషయమును ఈ విధముగా తెల్పినాడు, **ఇన్నల్లాహ్ లా యుఘ్యైరూ మా బి ఖౌమిన్ హత్తా యుఘ్యైరూ మా బి అన్ఫుసికుం** (అర్రాద్: 12). అనగా ఏదేని జాతిపై వచ్చిన అన్ని రకాల విపత్తులను, ఆపదలను ఆ జాతి ప్రజలు స్వయముగా వాటిని దూరం చేసుకొనుటకు ప్రయత్నించనంత వరకు అల్లాహ్ తాలా వాటిని దూరం చేయడు. వారు ధైర్యంను ప్రదర్శించనిచో, వారు వీరత్వంను చూపనిచో వారిలో మార్పు ఎలా సాధ్యమవుతుంది?. ఇది అల్లాహ్ తాలా యొక్క మార్పులేని సాంప్రదాయం. **వలన్ తజిద లి సున్నతుల్లాహి తబ్దీలా** కావున మన జమాఅత్ గాని, మరొక జాతియే గాని తమ గుణగణాలను ప్రయత్నాల ద్వారా, దుఆల దూర మార్చుకొనుటకు ప్రయత్నించనంత వరకు వారిలో మార్పు సాధ్యం కాదు."

(మల్పూజాత్ సంపుటి 1, పుట 137)

మానవుని అలవాట్లు ఎంతగా దిగజారినను ఒకవేళ వాటిని సరిచేయ దలచుకున్నచో సరిచేసుకోవచ్చును అనే విషయమును తెల్పుచూ హ్‌జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: ఇందుకోసం శ్రమించవలసి ఉంటుందని ఇంతకు ముందు కూడ ఈ విషయం ప్రస్తావించబడినది. వారిట్లు తెల్పిరి: "ప్రవర్తలన మార్పుల విషయంలో వివేకవంతుల రెండు రకాల అభిప్రాయములు గలవు, ఒకటి మానవుడు తన ప్రవర్తనలను మార్చుకోవడంలో శక్తి గలవాడని విశ్వసించేవారు, మరొకరు మానవుడు తన ప్రవర్తనలను మార్చుకోలేడని విశ్వసించేవారు. వాస్తవమేమనగా అలసత్వం, సోమరితనంను చూపకుండా తమ వంతు ప్రయత్నం చేసినచో మార్పు సాధ్యమగును. ఈ విషయంలో నాకు ఒక సామేత గుర్తుకు వస్తుంది. అదేమనగా, యూనాని వైద్యుల ప్రముఖ్య తత్వవేత్త అఫ్లాతూన్ వద్దకు ఒక వ్యక్తి వచ్చెను. ద్వారము ముందు నిలబడి ద్వారపాలకుల ద్వారా తన ఆగమనపు సందేశాన్ని పంపెను. వచ్చిన వారి రూపు రేఖలు గూర్చి అధ్యాయణం చేయనంత వరకు అఫ్లాతూన్ ఎవరిని లోనికి రానిచ్చేవాడు కాదు. అంతేగాకా వచ్చిన వ్యక్తి ఏ ఉద్దేశముతో వచ్చినాడని, అతడు ఎలాంటి వాడని కూడ అంచనాలతో తెలుసుకునే వాడు. సేవకుడు వచ్చి వచ్చిన వ్యక్తి రూపురేఖలను అలవాటు ప్రకారముగా వర్ణించెను. అది వినిన అఫ్లాతూన్ వచ్చిన వ్యక్తి అలవాట్లు చాలా చెడుగా ఉన్నవి, కావున నేను అతనిని కలుసుకోవాలను కోవడం లేదు కావున అతనిని వెళ్ళిపొమ్మని సమాధానం ఇచ్చెను. వచ్చిన వ్యక్తి అఫ్లాతూన్ సమాధానం వినగానే నాలో చెడు లక్షణాలు ఉన్న విషయం వాస్తవమే, ఇందులో ఎలాంటి సంకోచము లేదు, కాని నేను నా గుణగణాలను సంస్కరించు కున్నానని చెప్పమని ఆ సేవకునికి బదులిచ్చెను. దాంతో అఫ్లాతూన్ కూడ ఇది సాధ్యమే కావున అతనిని లోనికి పంపించమని భటులకు ఆదేశమిచ్చెను. ఆపై ఎంతో గౌరవముగా, మర్యాద పూర్వకముగా వచ్చిన వ్యక్తిని కలుసుకొనెను." మరల వారిట్లు తెల్పిరి: "గుణగణాలను సంస్కరించుకోవడం సాధ్యం కాదని భావించేవారి అభిప్రాయం సరైనది కాదు. కొందరు లంచం తీసుకునే ఉద్యోగులు మనస్ఫూర్తిగా పాశ్చాత్తాపం చెందినచో వారి ముందు ఒక బంగారు పర్వతమును పెట్టినను వారు దానిని చూడను కూడ చూడరు."

(మల్పూజాత్ సంపుటి 1, పుట 137-138)

మరల వారు గుణగణాల సంస్కరణకు చెందిన ఒక ఉదాహరణను తెల్పుచూ ఇట్లనిరి: "మానవునిపై ఖల్క్ రీత్య బలహీనత ప్రారంభము కాగానే అనగా వృద్ధాప్యం ప్రారంభం కాగానే వారి కన్నులు పని చేయడం మానివేస్తాయి, చెవులు వినిపించవు,

ఈ విధముగా శరీరంలో ఉన్న ప్రతి అవయవము మెల్లమెల్లగా పని చేయడం వదిలిపెట్టును. ఇదే విధముగా వృద్ధాప్యం కూడ రెండు రకాలుగా ఉంటుందని గుర్తుంచుకోండి, ఒకటి ప్రకృతి సిద్ధముగా, మరొకటి కృతిమముగా. ప్రకృతి సిద్ధమైనదనగా పైన పేర్కొనబడినది. కృతిమమైనదనగా, ఒక వ్యక్తి తనను ఆవహించిన అనారోగ్యమును గూర్చి పట్టించుకోకుండా ఉండడం వలన ఆ అనారోగ్యం సమయం కన్న ముందే వారిని వృద్ధులుగా చేయును. ( శ్రద్ధ చూపనిచో ముసలివారిగా మార్చును). శారీరక వ్యవస్థ ప్రకారముగానే (అనగా మానవుడు తనకు వచ్చిన అనారోగ్యమునకు సరైన సమయంలో చికిత్స చేయించుకొననిచో అతని శరీరం కృంగిపోవును. శారీరక వ్యవస్థలో ఇలా రెండు రకాలు గలవు. ఒకటి సహజమైన వృద్ధాప్యం. అనగా వయస్సుపై బడినందున వచ్చును. మరొకటి అసహజమైన విధానం ద్వారా అనగా అశ్రద్ధ వలన, తగు జాగ్రతలు తీసుకోకపోవడం వలన ఈ వృద్ధాప్యం వచ్చును.) అంతర్గత మరియు ఆధ్యాత్మిక వ్యవస్థ కూడ పని చేయును. (శారీరక వ్యవస్థలో ఏ విధముగా రెండు రకాల వృద్ధాప్యాలు వచ్చునో అదే విధముగా అంతర్గత మరియు ఆధ్యాత్మిక వ్యవస్థలో కూడ రెండు రకాల వృద్ధాప్యములు వచ్చును.) ఒకవేళ ఎవరైన తనలో గల చెడు లక్షణాలను దూరం చేసుకొని వాటి స్థానంలో మంచి లక్షణాలను అలవర్చుకొననిచో వారి సులక్షణాల ప్రామాణిక స్థాయి దిగ జారును. అందుకే రసూలుల్లా సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములు, పవిత్ర ఖుర్ఆన్ బోధనల ఆధారముగా తెలిసినదేమనగా ప్రతి జబ్బుకు వైద్యం ఉన్నది. కాని మానవుడు అలసత్వం, సోమరితనంను చూపినచో వినాశనం కాకుండా మరేమి సంభవించును. అంతేగాకా ఒక వృద్ధుడు జీవనం గడిపినట్లుగా నిస్సహాయ స్థితిలో జీవనం గడిపినచో అతడు ఎలా రక్షించబడును?."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 136-137)

నేడు ఈ సోమరితనంను దూరం చేయుటకు అల్లాహ్ తాలా ఎన్నో సాధనాలను ఏర్పాటు చేసినాడు. ఈ మాసంలో తమ గుణగణాల సంస్కరణ కోసం ప్రతి ఒక్కరు శ్రద్ధ చూపవలెను. అంతేగాకా ఇతర బలహీనతలను, పాపములను వీడనాడుటకు కూడ ప్రయత్నించవలెను. ఒకవేళ ఈ వాతరణంలో కూడ మనము ఇటు వైపు శ్రద్ధను కనబర్చనిచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా మానవుడు వృద్ధాప్యంలోకి వెళ్ళిపోవును. అలా జరిగినచో జీవితం నాశనమగును. అలాంటి పరిస్థితులలో మానవుడు దైవభీతి లేకుండానే అల్లాహ్ సన్నిధికి చేరును.

మరల సుగుణాలను అలవర్చుకొనుటకు ప్రాయశ్చిత్తం చెందవలెనని సూచించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: " వాస్తవానికి ప్రాయశ్చిత్తం సుగుణాలను అవర్చుకొనుటకు ఒక ప్రేరణ మరియు ప్రయోజకరమైన సాధనం. (ఉన్నత లక్షణాలను అలవర్చుకో దలచినచో అవి కేవలం ప్రాయశ్చిత్తం ద్వారానే సాధ్యమగును. ప్రాయశ్చిత్తం అనగా పాపముల నుండి క్షమాపణ కోరడం కాదు. ఒకవేళ ఉత్తమమైన సులక్షణాలను అలవర్చుకొని వాటికి అనుగుణముగా నడుచుకోదలచినచో అప్పుడుకూడ ప్రాయశ్చిత్తం చేయవలెను.) అది మానవున్ని పరిపూర్ణం చేస్తుంది. అనగా తన చెడు గుణాలను దూరం చేసుకోవాలను కునే వ్యక్తి నిష్కల్మశమైన హృదయంతో, గట్టి పట్టుదలతో ప్రాయశ్చిత్తం చేసుకోవలెను. ప్రాయశ్చిత్తమునకు మూడు నిబంధనలు గలవను విషయమును కూడ గుర్తుంచుకోవాలి. ఆ నిబంధనలను పూర్తి చేయనిదే స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తము సాధ్యము కాదు. దీనినే తోబతున్నసుహ్ (నిష్కపట ప్రాయశ్చిత్తము) అందురు. ఈ మూడు నిబంధనలలో మొదటి నిబంధనను అరబి భాషలో ఇఖ్లా అందురు. అనగా చెడు ప్రవర్తలను ప్రేరేపించు దుష్ట ఆలోచనలను, దుష్ట భావాలను పూర్తిగా వదిలి వేయవలెను. (తిరస్కరించుటకు అర్హత గల గుణాలు, అలవాట్లు, చెడు ఆలోచనలు, చెడు లక్షణాలను, వాటిని దూరం చేసుకోవడమే ప్రథమ నిబంధన) వాస్తవమేమనగా, ఆలోచనల ప్రభావం చాలా అధికముగా ఉండును. ఎందుకనగా ఒక పని కార్య రూపం దాల్చుటకు ముందు ఒక నమూనా రూపంను కల్గియుంటుంది. కావున ప్రాయశ్చిత్తము యొక్క మొదటి నిబంధన ఏమిటనగా, ఆ చెడు ఆలోచనలను, చెడు భావాలను పూర్తిగా విస్మరించాలి. ఉదా॥ ఒక వ్యక్తికి ఒక పర స్త్రీతో అక్రమ సంబంధము ఉన్నచో ప్రాయశ్చిత్తం పడుటకు ముందుగా ఆమె ముఖమును అంద విహీనముగా భావించుకోవడం తప్పనిసరి. ఆమే చెడు లక్షణాలను, అలవాట్లను తమ మనస్సులో కదిలింప జేసుకోవలెను. ఎందుకనగా నేను ముందే తెల్పినట్లు భావాల ప్రభావము మానవునిపై తప్పక పడును. మానవున్ని కోతి, పంది వంటి రూపాలలో చూసినట్లు సత్కార్యుల చరిత్రలో చదువినాము. కావున మానవుడు తాను భావించుకొన్న విధముగా పరివర్తనము చెందును. దురలవాట్లకు కారణమైన ఆలోచనలన్నింటిని దహనము చేయవలెను. ఇది మొదటి నిబంధన." (చిత్రములో వారిని చెడుగా భావించెదరు).

రెండవ నిబంధన విచారణ వ్యక్తం చేయడం: అనగా తన తప్పును తెలుసుకొని కుమిలిపోవడం. ప్రతి మానవుని స్వభావ శక్తి, ప్రతి చెడు సమయంలో మానవున్ని హెచ్చరిస్తుంది. కాని దురదృష్టుడు మాత్రం దానిని లెక్క చేయడు. (అనగా అల్లాహ్ తాలా అతనిలో సృష్టించిన ఒక ప్రత్యేక శక్తిని ఉపయోగించకుండా వదిలివేయును.) అందుకే తప్పటడుగు, పాపం చోటు చేసుకున్న ప్రతిసారి కుమిలిపోవాలి. అంతేగాకా ఈ సుఖములన్ని కేవలం తాత్కాలికమైనవేనని, కొన్ని రోజులకే పరిమితమైనవని భావించాలి. అంతేగాకా ప్రతిసారి ఆ ఆనందములో ఆసక్తి తగ్గునని, చివరికి వృద్ధాప్యంలో ఆ శక్తులన్ని బలహీనమై, వ్యర్థమైపోయి, ఈ ప్రపంచమును వీడవలసి యుండునని కూడ భావించాలి. కావున మన జీవితంలోనే ఈ సు:ఖములన్నింటిని వీడవలసి యున్నచో వాటి కోసం తాపత్రయ పడడం వలన ఏమి ప్రయోజనం?."

మరల ఇట్లు తెల్పిరి: " ప్రాయశ్చిత్తము చేయువాడు అదృష్టవంతుడు. ముందుగా చెడు ఆలోచనలను, చెడు అలవాట్లను వీడి అపవిత్రమును, మలినము నుండి దూరమున్నచో అతడు తాను చేసిన తప్పుల పట్ల కుమిలిపోవును. "

మూడవ నిబంధన పట్టుదల: "ఇకపై ఆ చెడుల వైపు కన్ను ఎత్తికూడ చూడనని ఒక పట్టుదలతో కూడిన నిర్ణయం తీసుకోవలెను. ఆ నిర్ణయమునకు కట్టుబడి యున్నచో అల్లాహ్ తాలా అతనికి స్వచ్ఛమైన ప్రాయశ్చిత్తమునకు అవకాశంను కల్పించును. ఫలితముగా అతడు అన్ని రకాల చెడుల నుండి పూర్తిగా దూరమై వాటి స్థానములో ఉత్తమ లక్షణాలు, మంచి కర్మలు చోటు చేసుకొనును. అప్పుడు దీనిని ప్రవర్తనలపై విజయముగా భావించబడును. అప్పుడు వాటికి శక్తి సామర్థ్యలను అల్లాహ్ తాలా అనుగ్రహించును. ఎందుకనగా శక్తి సామర్థ్యలన్నింటికి అల్లాహ్ యే అధికారి. **అల్ ఖువ్వత్ లిల్లాహి జమీఆ** అని తెల్పుకున్నట్లు అన్ని రకాల శక్తులకు అల్లాహ్ యే మూలము. మానవుడు బలహీనుడు, నిస్సహాయుడు. **ఖులిఖల్ ఇన్సాన జయీఫా** అనునదే మానవుని వాస్తవికత. కావున అల్లాహ్ తాలా నుండి శక్తిని పొందుటకు మానవుడు పైన పేర్కొనిన మూడు నిబంధనలను ఎలాంటి సోమరితనం లేకుండా, అలసత్వం వహించకుండా పాటించవలెను. ఎల్లప్పుడు ఉత్సాహముగా ఉంటూ అల్లాహ్ తాలాతో దుఆ చేయవలెను. అప్పుడే అల్లాహ్ తాలా ప్రవర్తనలలో మార్పును కల్గించును."

(మల్ఫూజాత్ సంపుటి1, పుట 138-140)

మరల చెడు అలవాట్లను వదిలి వేయుటకు ప్రయత్నించువారిని ఒక వీరుడుతో పోల్చుతూ ఉదాహరణలిస్తూ వారు ఇట్లు తెల్పిరి: ఇకపై మన జమాఅత్‌కు వీరులు, ధీరుల అవసరం లేదు. కేవలం తమ ప్రవర్తనలను సంస్కరించుకొను వారి అవసరమే గలదు. పర్వతములను కదిలించు శక్తి కల్గిన వాడు వీరుడు కాదు. ఇదే వాస్తవము. తమ ప్రవర్తనలను మార్చుకొను శక్తి గలవాడే నిజమైన వీరుడు. పూర్తి శక్తి, సామర్థ్యలన్నింటిని ప్రవర్తనల మార్పు కోసం ఖర్చు చేయవలెను. ఎందుకనగా ఇదే నిజమైన శక్తి మరియు ధైర్యము. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 140)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇట్లనిరి: " ప్రవర్తనల పరివర్తనము ఒక అద్భుతము . దీనిని ఎవరు ప్రశ్నించలేరు. అందుకే మన మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అన్నింటికన్న గొప్ప శక్తి, అద్భుత ప్రవర్తనలను నొసంగబడెను. అందుకే వారిని **ఇన్నక లఅలా ఖుల్కిన్ అజీం** అని సంబోధించ డమైనది. ( అల్ ఖలమ్: 5) అన్ని రకాల అద్భుతాలను, శక్తులను నిరూపించుకొనుటలో సకల ప్రవక్తల అద్భుతముల కన్న మన ప్రవక్తయే ముందుండిరి. కాని వారి ప్రవర్తనల ఘనత వారందరిలో ప్రథమ స్థాయిలో ఉండెను. దాని ఉదాహరణను ప్రపంచ చరిత్ర గతములో మనకు చూపలేదు, భవిష్యత్తులో చూసే ఆస్కారమే లేదు. "

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హెూటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

మరల వారిట్లు తెల్పిరి: "తన దుష్ప్రవర్తనలను, చెడు అలవాట్లను వీడి సద్గుణాలను అలవర్చుకొన్న ప్రతి వ్యక్తికి అదొక అద్భుతమని నేను భావిస్తున్నాను, ఉదా॥ కఠిన స్వభావం గల వ్యక్తి కోపమును, చెడు అలవాట్లను వీడి మృదు స్వభావమును, క్షమాగుణమును అవర్చుకున్నచో నిస్సందేహముగా ఇది అద్భుతమగును. లేదా క్షమాగుణమును అవలంభించి, లోభితనమును వీడి దాన గుణమును, ఈర్ష్యను వీడి సానుభూతిని అలవర్చుకున్నచో నిస్సందేహముగా ఇది కూడ అద్భుతమగును. స్వార్థమును, అహంకారమును వీడి నిరాడంబరతను అలవర్చుకున్నచో ఈ నిరాడంబరత కూడ అద్భుతమే అగును. అద్భుత శక్తిగా ఎదుగుటకు మీలో ఎవరు ఇష్టపడరు?. ప్రతి ఒక్కరు దీనిని ఆశిస్తారని నాకు తెలుసు. ఇదొక శాశ్వతమైన, సజీవమైన అద్భుతము. మానవుడు తన ప్రవర్తనలను సంస్కరించు కోవలెను. ఎందుకనగా దీని ప్రభావం ఎన్నడు అంతము కాదు. దీని ప్రయోజనం దీర్ఘ కాలము పని చేయును. దేవుని ప్రాణులు మరియు దేవుని దృష్టిలో విశ్వాసులు ఒక అద్భుతము వలె మార్పు చెందవలెను. ఎందరో దుష్టులు, భోగభాగ్యములు అనుభవించు వారు దేవుని మహిమల పట్ల ఎలాంటి విశ్వాసంను కల్గియుండ కున్నను సత్ప్రవర్తనలను చూసి తమ తలలు దించుకొందురు. సత్ప్రవర్తనల ప్రభావంను స్వీకరించకుండా, అంగీకరించకుండా వారికి మరొక దారి లేదు. ప్రవర్తనల అద్భుతములను చూసి వారు నిజమైన ధర్మమును స్వీకరించిన విషయమును చాలా మంది జీవిత చరిత్రలో మనము పొందగలము. "

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 141-142)

మస్జీద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపస్థితులై ఉపదేశిస్తున్న సమయంలో కొందరు సిక్కులు భిక్షకుల దుస్తువులలో వచ్చిరి. వారు మత్తులో తూగిసలాడు చుండిరి. వారు ఆ సమావేశంలో పాల్గొనిరి. వ్రాయు వారు ఇట్లు వ్రాసిరి: వారు వచ్చి స్వర్గమును తలపించు సమావేశమునకు భంగం కల్గునట్లుగా ఎంతో దుర్భరముగా మాట్లాడుచుండిరి. కొంత అలజడి మొదలైనది. కాని మన ప్రియతమ నాయకుడు అలైహిస్సలాం తాను బోధిస్తున్న విషయమును ఆచరణాత్మక రూపంలో ఒక అద్భుతముగా చూపిరి. దాని ప్రభావం వలన శ్రోతలలో అధికులు బాహ్యముగా రోధించసాగిరి. చివరికి దుష్టులు పోలిసుల చేతికి చిక్కిరి. పోలిసులు వారిని పట్టుకొనిరి. వారిని కొట్టసాగిరి. ఫలితముగా వారి మత్తు వీడిపోయినదని వారు చెప్పుకోసాగిరి.

( సేకరణ, సంపాదకులు, అనుబంధం, మల్ఫూజాత్ సంపుటి 1, పుట 142)

మరల వారు విశ్వాసం తీసుకరావడానికి అనేక కారణాలను తెల్పుచూ ఇట్లనిరి: " సందేశహరులకు వ్యతిరేకముగా ఉన్న వారు, ప్రత్యేకించి మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకముగా ఉన్న దుష్టులు అద్భుతములను చూసి విశ్వసించలేదు. అద్భుతములను, వైభవములను చూసి వారు సంతృప్తి చెందలేదు. వారు కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ప్రవర్తనలను చూసి మాత్రమే వారి సత్యమును అంగీకరించిరి. శక్తులతో కూడిన అద్భుతములు చేయని పనులు ప్రవర్తనలతో కూడిన అద్భుతములు చేయును. **అల్ ఇస్తిఖామతు ఫౌఖల్ కరామతి** యొక్క అర్థం కూడ ఇదియే. స్థిరత్వము ఎలాంటి అద్భుతమును చూపునో ఒక్కసారి పరీక్షించి చూడుము. ప్రత్యేకించి నేటి కాలంలో అద్భుతాల వైపు కేవలం కొందరే ఆసక్తిని చూపెదరు. కాని ఫలాన వ్యక్తిలో ఉత్తమ సుగుణాలున్నాయని తెలిసినచో ప్రజలందరు వారి వైపు ఏ విధముగా ఆకర్షితులగుదురో ఈ విషయం ఎవరికి తెలియనిది కాదు. పెద్ద పెద్ద సంకేతాలను చూసి కూడ సంతృప్తి చెందని వారెందరో సద్గుణాలను చూసి సంతృప్తి చెందెదరు. వాస్తవమేమనగా, కొందరు బాహ్య అద్భుతాలను, వైభవాలను చూసి విశ్వసించెదరు, మరి కొందరు విజ్ఞానములను, రహస్యములను చూసి విశ్వసించెదరు. కాని సద్గుణాలే అనేక మంది మార్గదర్శనమునకు, సంతృప్తికి కారణమగును".

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 81-82)

నేడు కూడ అహ్మదీయుల సద్గుణాలతో ప్రభావితులై లేదా సంయుక్తముగా జమాఅత్ సభ్యుల నడవడికను చూసి ప్రభావితులై అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నారు. కావున సత్ప్రవర్తనలు తమను దైవభీతిలో పెంచడమే గాకుండా ఇదొక ధార్మిక కర్తవ్యము, ఇతరుల సంస్కరణకు కారణమను విషయమును ప్రతి అహ్మదీయుడు గుర్తుంచుకోవాలి. అంతేగాకా ప్రతి అహ్మది తన ప్రవర్తనలను మరింత మేరుగు పర్చుకొనుటకు ప్రయత్నించాలి.

విశ్వాస మార్గమును గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: " విశ్వాస మార్గమనగా అల్లాహ్ తాలాతో సంస్కరణను ఆశించుట, అందుకు తమ శక్తులను ఖర్చు చేయుట." తనకున్న శక్తిని పూర్తిగా వెచ్చించడం, సంస్కరణ కోసం అల్లాహ్ తాలాతో దుఆ చేయడం. దీని ద్వారనే విశ్వాసం చేకూరుతుంది. మరల ఇట్లనిరి," నమ్మకముతో దుఆ కొరకు తమ చేతులను చాచిన వ్యక్తి దుఆను అల్లాహ్ తాలా రద్దు చేయదని పవిత్ర హదీస్‌లో గలదు. కావున అల్లాహ్ తాలాను పూర్తి నమ్మకముతో, సదుద్దేశముతో యాచించుము. నేను మరల మీకు తెల్పునదేమనగా ఉత్తమ లక్షణాలను ప్రదర్శించుట ద్వారానే మీరు మీ అద్భుతమును ప్రదర్శింపజేయగలరు. ఒకవేళ ఎవరైనా నేను అద్భుత శక్తిగా ఎదగ దలచుకోలేదని భావించినచో అతనిని షైతాన్ మోసం చేయుచున్నదని గుర్తుంచుకోగలరు. అద్భుతమనగా ఆశ్చర్యము, ఊహా ఏ మాత్రం కాదు. అద్భుతము ద్వారా ప్రజలకు ఇస్లాం యొక్క సత్యత, వాస్తవము తెలుస్తుంది. ఫలితముగా వారు మార్గదర్శనము పొందెదరు. నేను మరల మీకు తెల్పుచున్నాను, సద్గుణాల అద్భుతములో వింతలు, ఊహాలతో కూడిన అద్భుతాల ప్రమేయం ఏమాత్రం లేదు. ఇవి కేవలం షైతాన్ రేకెత్తుచున్న అనుమానములు మాత్రమే. భూమండలముపై కనిపిస్తున్న ఈ కోట్లాది ముసల్మానులు ఖడ్గము, నిర్భంధముతో ముస్లిములైనారా?. కాదు. ఇది తప్పుడు ఆలోచన. ఇస్లామీయ అద్భుత శక్తియే వారిని ఆకర్షించినది. అద్భుతాలు వివిధ రకాలుగా యుండును. అందులో సద్గుణాల అద్భుతము కూడ ఒకటి గలదు. ఇది అన్ని రంగాలలో విజయమును చేకూర్చుతుంది. సత్పుర్షుల అద్భుతములను చూసి, దానికి ప్రభావితులై అధికులు ముసల్మానులైనారు. వారు ఇస్లాం ధర్మమును వైభవోపేతమైన దృష్టితో తిలకించిరి గాని, ఏనాడు వారు ఖడ్గానికి భయపడలేదు. ఇస్లామీయ సత్యపు ఆత్మ శక్తియే ఇతర జాతుల వారిని ఇస్లాంలో చేరుటకు తప్పని పరిస్థితులను కల్పించినదని గొప్ప గొప్ప ఆంగ్ల పండితులు, పరిశోధకులు విశ్వసించక తప్పలేదు."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 145-146)

సద్గుణాలు కూడ సంపదయే. వాటిని ప్రదర్శించుట కూడ అల్లాహ్ తాలా నొసంగిన సంపదలను ఖర్చు చేసినట్లుగానే యుండును. ఇది కూడ దైవభీతిలోని ఒక ఆచరణాత్మకమైన భాగమేనని తెల్పుచూ మరల వారిట్లు తెల్పిరి: "సాధరణముగా సంపద అనగా మానవులు ధన, దాన్యములని భావించెదరు. ఇది సరైన ఆలోచన కాదు. మనకు అనుగ్రహించిన శక్తులన్ని సంపద పరదిలోకే వచ్చును. విద్యా, వృత్తులు మొదలగు విజ్ఞానములు అన్నియు సంపద క్రిందికే వచ్చును. బాహ్యముగా చూసినచో సంపద అనగా ధనములో విశాలత అని భావించెదరు. కాని పైవన్ని సంపదలే. సంపదలో అధికారము, సద్గుణాలు, చివరికి అల్లాహ్ తాలా తెల్పినట్లుగా


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

### "అల్లాహ్ ప్రమాణము"

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027



**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI

మేము అనుగ్రహించిన ప్రతి దానిని ఖర్చు చేయునదంతయు సంపదగానే లెక్కింపబడును. అనగా రొట్టెలు ఇచ్చినచో రొట్టెలను పంచిపెట్టేదరు, విద్యాలో నుండి విద్యను, గుణగణాలలో నుండి సద్గుణాలు ఇతరులకు పంచిపెట్టును. విజ్ఞానమును పంచి పెట్టుట సాధారణమైన విషయము. కేవలం తన ధనము నుండి ఇతరులకు ధానము చేయని వాడే లోభి కాదని గుర్తు పెట్టుకొనుము. అల్లాహ్ తాలా ఒకరికి విద్యను అనుగ్రహించినప్పటికి ఇతరులకు నెర్పని వాడు కూడ లోభియే, అంతేగాకా తన వద్దనున్న విజ్ఞానం, నైపుణ్యములను ఇతరులకు నేర్పినచో తమ గౌరవంలో తగ్గుదల వచ్చునని, లేదా తమ సంపాదనలో తరుగుదల వచ్చునని భావించడం కూడ ఒక రకమైన అన్యారాధనయే అనబడును. ఎందుకనగా ఇట్టి పరిస్థితులలో అతడు తన విజ్ఞానాన్ని, తన నైపుణ్యమునే తన సంపదగా, తన ఆరాధ్య దైవముగా భావిస్తున్నాడని అర్థం. అంతేగాకా తనలో గల సద్గుణాలతో సరిగా నడుచుకొనని వాడు కూడ లోభియే. సద్గుణాలను పంచిపెట్టడమనగా అల్లాహ్ తాలా తనకు ఇచ్చిన సద్గుణాల ద్వారా ఇతరులతో సత్ప్రవర్తనతో ప్రవర్తించడం కూడ సద్గుణాలను పంచిపెట్టడమే అవుతుంది. అప్పుడు వారు వీరి నడవడికను చూసి తమలో కూడ ఈ సద్గుణాలను అలవర్చుకొనుటకు ప్రయత్నించెదరు. సద్గుణాలు అనగా కేవలం నోటితో మృదువుగా మాట్లాడడం, సున్నితమైన పదాలను ఉచ్చరించడమే కాదు. అవసరమును బట్టి ధైర్యమును, మృదుత్వంను, క్షమాగుణంను ఎన్ని రకాల శక్తులు మానవునికి అనుగ్రహించబడినవో అవన్నియు సద్గుణపు శక్తులే, వాటితో సమయ స్పూర్తితో పని తీసుకోవడం కూడ సద్గుణాలుగానే భావించబడును.”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 435-436)

తమ జమాఅత్ సభ్యులు ఉన్నత సద్గుణాలను అలవర్చుకోవాలని తమలో మార్పును కలిగించుకోవాలని సూచిస్తూ వారిట్లు తెల్పిరి: “ఒక వ్యక్తి తన పొరుగు వారికి తన నడవడికలో గతంలో అతడు ఎలా ఉండేవాడు, నేడు ఎలా ఉంటున్నాడు అనే మార్పును చూపునో అతడు ఒక అద్భుతమును చూసిన వాడగును. దాని ప్రభావం తన పొరుగు వారిపై చాలా గొప్పగా పడుతుంది. మనము ఏంత వరకు అభివృద్ధి చెందాము అని మన జమాఅత్‌పై కొందరు అభ్యంతరములు తెల్పుచున్నారు. మోసము, కోపం ఉక్రోశంనకు గురి అవుచున్నామని నిందలు వేయుచున్నారు. అలాంటి వారికిది సిగ్గు చేటు కాదా?.ఒక వ్యక్తి ఎంతో శ్రేష్టమైనదని భావించి ఈ జమాఅత్ పరంపరలో చేరినప్పుడు ఏ విధముగానైతే ఒక సత్పురుషుడు తన తండ్రి నామమును నిలబెట్టుటకు ప్రయత్నించినట్లు, బైఅత్ పరంపరలో చేరువారు కూడ సత్పురుషలను పోలి యుండును. అందుకే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శ్రీమతులను విశ్వాసుల తల్లుగా పేర్కొనడం జరిగినది. ఈ విధముగా ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశ్వాసులందరికి తండ్రి అని అర్థం. కన్న తండ్రి కుమారుడిని ఈ భువిపైకి తీసుక వచ్చును, బాహ్యా జీవితమును కారకుడగును. కాని ఆధ్యాత్మిక తండ్రి ఆకాశంపైకి తీసుక వెళ్ళును, అంతేగాకా జన్మ ఉద్దేశము వైపు ప్రేరణ కల్పించును. మీలో ఏ కుమారుడైనా తన తండ్రికి తలవంపులు రావాలని భావించునా?. ( మీలో ఈ లోపాలు ఉన్నాయి, ఆ లోపాలు ఉన్నాయి, మీలో చెడు గుణాలు ఉన్నాయని నిందలు వేస్తున్నారంటే మీరు జమాఅత్‌కు చెడ్డ పేరు తీసుకవస్తున్నారు. మీ వలన జమాఅత్‌కు చెడ్డ పేరు రావడంను మీలో ఎవరైనా ఇష్టపడునా?.) వ్యభిచారుల వద్దకు వెళ్ళడం, పేకా ఆటలు ఆడడం, మద్యపానం సేవించడం, లేదా ఇలాంటి చెడు పనులు చేయడం అన్నియు తండ్రికి తలవంపులు తెచ్చును. కావున ఏ కుమారుడు తన తండ్రికి తలవంపులు తీసుక రావాలని ప్రయత్నించడని నాకు తెలుసు. కాని ఒక అసమర్థ కుమారుడు అట్టి చర్యలకు పాల్పడినచో ప్రజలు నాలుకలు మూసుకొని ఉండలేవు. ప్రజలు అతని తండ్రి వైపు అతనిని సూచిస్తూ ఇతడు ఫలాన వారి కుమారుడు. ఫలాన చెడు పనులు చేస్తున్నాడని చెప్పుకొందురు. ఆ అసమర్థ కుమారుడు స్వయముగా తన తండ్రికి తలవంపులు తెచ్చిన వాడగును. అదే విధముగా ఒక వ్యక్తి ఒక జమాఅత్‌లో పాల్గొని, ఆ జమాఅత్ యొక్క గౌరవమును, ఘనతను దృష్టియందుంచు కొనకుండా అందుకు భిన్నముగా నడుచుకున్నచో అతడు స్వయముగా అల్లాహ్‌కు సమాధానం నిచ్చువాడగును. ఎందుకనగా అతడు కేవలం తనను మాత్రమే నాశనం చేసుకోకుండా ఇతరులకు కూడ చెడు ఉదాహరణగా నిలుస్తూ వారిని మార్గదర్శనం, సన్మార్గాం నుండి దూరం చేసిన వాడగును. అందుకే మీకు శక్తులు ఉన్నంత వరకు మీరు అల్లాహ్ తాలాతో సహాయమును యాచించుము. అంతేగాకా తమ పూర్తి శక్తి, సామర్థ్యలతో తమలో ఉన్న లోపాలను పూర్తిగా దూరం చేసుకొనుటకు ప్రయత్నించుము. ఎక్కడైతే మార్గం కనిపించదో అక్కడ స్వచ్ఛతతో, నమ్మకంతో చేతులు ఎత్తి యాచించుము. ఎందుకనగా భక్తి శ్రద్ధలతో యాచించే చేతులు సత్యంతో, నమ్మకంతో లేచును, కావున అవి ఖాళి చేతులతో తిరిగి రావు. మా వేల దుఆలు ఆమోదించబడినాయని, నేటికి ఆమోదించబడుచున్నయని మేము అనుభవంతో తెల్పుచున్నాము. ఒక వ్యక్తి తనలో తన తోటి వారిని గూర్చి ఎలాంటి సానుభూతి కల్గి లేకపోవడం ఎంతో దురదృష్టకరం, లోభితనం. ఒకవేళ నేను ఏదేని మార్గములో శ్రేయస్సు ప్రయోజనమును చూసినచో ప్రజలను పిలిచి, పిలిచి వారికి ఆ మార్గమును చూపించడం నా బాధ్యతయే అగును. ఎవరైనా నేను సూచించిన దానిని అనుసరిస్తారా? లేదా? అనేదాని గూర్చి నాకు ఎలాంటి పట్టింపు ఉండదు.”

( మల్ఫూజాత్ సంపుటి 1, పుట 146-147)

మనము వారి బైఅత్ పరంపరలో చేరి తమ ప్రవర్తనలో మార్పులు సృష్టించుకున్నామని, పవిత్ర మార్పులను కల్పించుకున్నామని మనము మన ప్రతి కర్మతో నిరూపించవలెను. ఇదే ప్రచారమునకు సరైన విధానం. దైభీతిని అవలంభించుకొనుచు తమలో ఉత్తమ మార్పులను కల్గించుకొనుటకు, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఆదర్శమును అనుసరించుటకు, ఉన్నత ప్రవర్తనలను అనుక్షణం బహిర్గత పర్చుటకు అల్లాహ్ తాలా మనందరిని అనుగ్రహించు గాకా!. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆశయము మేరకు మన జీవితములను గడుపు వారమగుదుము గాకా!. (ఆమీన్)

జుమా నమాజ్ తరువాత నేను రెండు పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. మొదటిది అమెరికాకు చెందిన గౌ॥ లుత్ఫుర్రహ్మాన్ మహమూద్ గారిది. వీరు గౌ॥ మియాc అతాఉర్రహ్మాన్ గారి తనయులు. మే 27, 2017 నాడు వీరు పరమపదించిరి. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వీరు భేరాకు చెందిన వారు. వీరి తాత గారు మియాc కరీం దీన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో ఒకరు. వీరు 1894లో బైఅత్ చేసిరి. వీరి శ్రీమతి అనగా శ్రీ॥ శే॥ వారి దాది తాలెఏ భీభి బహుశా తన భర్తతో బైఅత్ చేసి ఉండవచ్చును. కాని వారికి పూర్తి నమ్మకం ఉండేది కాదు. వారి పేరు తాలెఏ భీభి. వారు ఒక స్వప్నం చేసిరి. ఆ స్వప్నములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారితో ఇట్లనిరి, ఏ స్త్రీకి ఈ స్వప్నం వచ్చినదో ఆ స్త్రీకి నాపై పూర్తి నమ్మకం లేదు. ఒకవేళ వారికి పూర్తికి నమ్మకం ఉన్నచో వారికి అల్లాహ్ తాఆ ఒక కుమారుడిని అనుగ్రహించును. ఆ తరువాత వీరు హుజూర్ గారి హస్తముపై బైఅత్ చేయుటకు ఖాదియాన్‌కు వెళ్ళిరి. ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఒక కుమారుడిని అనుగ్రహించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ కుమారుడికి అతాఉర్రహ్మాన్ అని నామకరణం చేసిరి. వీరు లతీఫుర్రహ్మాన్ గారి తండ్రి గారు. లుత్ఫుర్రహ్మాన్ గారు చాలా కాలం వరకు తాలీముల్ ఇస్లాం హైస్కూల్‌లో బోధించేవారు. సామాన్య శాస్త్రము బోధించేవారు. నేను కూడ స్కూల్‌లో వారి విద్యార్థినే. వీరు మియాc అతాఉర్రహ్మాన్ గారి పెద్ద కుమారులు. జాతీయ స్థాయిలో ఖుద్దాముల్ అహ్మదియ్యా పాకిస్తాన్ యొక్క కార్యదర్శిగా సేవలందించిరి. అల్ మినార్, ఖాలిద్ పత్రికలు సంపాదకులుగా కూడ సేవలందించిరి. ఆ తరువాత సేరాలోవన్ వెళ్ళిరి. చాలా కాలం వరకు సేరలేవన్ జమాఅత యొక్క స్కూల్‌లో సేవలందించిరి. పదవి విరమణ తరువాత వారు అమెరికాకు వెళ్ళిరి. ఉపన్యాసంలో, వ్యాసంలో వారికి చాలా నేర్పు ఉండేది. వారి వ్యాసాలు చాలా వరకు అల్ ఫజల్‌లో ప్రచురించబడేవి. మహమూద్ ముజీబ్ అస్గర్ గారు వారిని గూర్చి ఇలా వ్రాసిరి, ఒకసారి వారు పాకిస్తాన్‌కు వచ్చినప్పుడు ఖిలాఫత్ గ్రంథాలయములో కొన్ని ఆధారాలను సేకరించుచుండిరి. నేను సబబు అడుగగా, అమెరికా పత్రికలలో





ఇస్లాం, పవిత్ర ఖుర్ఆన్ మొ॥ వాటిపై అధికముగా అభ్యంతరములను ప్రచురిస్తుంటారు. నేను వాటికి ఆధారలతో సమాధానం ఇస్తుంటాను, కావున నా వ్యాసములు అక్కడి పత్రికలలో ప్రచురిత మవుతాయి. అందుకే నేను ఈ గ్రంథాలయములో ఆధారములను అన్వేషిస్తున్నాను.

అతావుల్ ముజీబ్ రాషిద్ గారు వారిని గూర్చి ఈ విధముగా వ్రాసిరి. చాలా అధికముగా పుస్తక పఠనం చేసేవారు. ధార్మిక సమస్యలలో ఎంతో దూరదృష్టిని కల్గి యుండేవారు. ఉర్దూ మరియు ఆంగ్లములో చాలా పట్టు ఉండేది. ఉర్దూలో ఎంతో అన్వేషణ పూర్వకముగా, సూక్ష్మదృష్టితో పండిత వైఖరిలో వ్యాసములను వ్రాసేవారు. విజ్ఞాన అంశాలను అన్వేషించడం వీరికి ఎంతో ఇష్టం. జమాఅత్ లిట్రేచర్స్‌ను ఎల్లప్పుడు పఠనములో ఉంచుకునే వారు. ఎంతో విజ్ఞావంతులు. సేరలేవన్ మిషన్‌లో ముభల్లిఘ్ ఇంచార్జ్ మరియు అమీర్ పని చేయుచున్న ఖలీల్ ముభష్షిర్ గారు వారిని గూర్చి ఇలా వ్రాసిరి, 20 సంవత్సరాల వరకు మేము కలసి మెలసి ఉన్నాము. నేను ఎంతో దగ్గరిగా వారిని చూసాను. ఎంతో ఉన్నత స్థాయిని కల్గిన వ్యక్తి వారు. విధేయత, వినమ్రత గలవారు. వారి వినయం గూర్చి తెల్పుటకు నా వద్ద పదాలు లేవు. ఎంతో నిస్వార్థపరులు. ఇవి కల్పితాలు కావు వాస్తవాలు. అల్లాహ్ తాలా వారికి ఉపన్యాసములో, వ్యాసములో ఎంతో నేర్పును అనుగ్రహించినాడు.

వీరు అహ్మదియ్య స్కూల్‌లో ముందుగా ఉపాధ్యాయులుగా పని చేశారు, ఆ తరువాత ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేపట్టినారు. ఎంతో ఉత్తమముగా నిర్వాహణ బాధ్యతలను వారు నెరవేర్చిరి. ఎంతో భక్తితో నమాజ్‌లను సల్పేవారు, అల్లాహ్ తాలా అనుగ్రహాలకు కృతజ్ఞతలు తెలుపేవారు. క్రమం తప్పకుండా చందాలు చెల్లించేవారు. ధాన ధర్మాలు చేసేవారు, ఆర్థిక ప్రోత్సాహాలలో ఎంతో ఉత్సాహముగా పాల్గొనేవారు. ఖిలాఫత్ పట్ల కూడ వారికి ఎంతో అభిమానం, గౌరవం ఉండేవి. 1988లో నాలుగ ఖలీఫా గారు సేరలేవన్‌లో పర్యటించినప్పుడు వీరికి ఎంతో విలువైన సేవలు అందించుటకు అవకాశం లభించినది. హుజూర్ గారిని గౌరవించేవారు, ఇతరులకు ఉదాహరణగా చెప్పుకోవచ్చును. ఇచటకు కూడ వచ్చిరి. నాతో వారికి పాత అనుబంధము ఉన్నప్పటికి ఖిలాఫత్ వలన వారు ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిరి.

ఫజల్ అహ్మద్ షాహిద్ మురబ్బి గారు వారిని గూర్చి ఈ విధముగా వ్రాసిరి, ఒకసారి ఒక క్రైస్తవ బోధకుడు బూ ప్రాంతములో ప్రజలను ప్రోగు చేసి కల్పిత మాయజాలంను చూపసాగెను. అందుకు దీటుగా వారు వ్రాత పూర్వకముగా సమాధానం ఇచ్చిరి. ఫలితముగా అతడు మతిభ్రమించిన వాడిలా దిక్కులు చూడసాగెను. ఈ విషయంపై అహ్మదియేతర మస్జిద్ మౌల్వీలు కూడ హర్షంను వ్యక్త పర్చిరి. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా! వారికి ఉన్నత స్థాయిని కల్పించు గాకా! వారి సంతానానికి కూడ వారి సత్కార్యములను కొనసాగించు అవకాశం కల్పించు గాకా!.

రెండవ జనాజ నమాజ్ మిర్జా ఉమర్ అహ్మద్ గారిది, వీరు శ్రీ॥శే॥ సాహెబ్జాదా డాక్టర్ మిర్జా మునవ్వర్ అహ్మద్ గారి కుమారులు.జూన్ 5, 2017వ తేదీన తాహిర్ హార్ట్ ఇన్‌స్టుట్యూట్ రబ్వాలో 67 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. వీరు నా బాల్య మిత్రులు, ఒకే వయస్సుకు చెందినవారము. బాల్యంలో కలసి ఆడుకునేవారము. ఎన్నో రకాల సుగుణాలు వారిలో గలవు. ఒక బంధువుగా, ఒక మిత్రుడిగా, ఒకే వయస్సుకు చెందిన వారము కవడం వలన కలసి పెరిగాము. ఖిలాఫత్ తరువాత వారిలో నేను ఎంతో మార్పును చూశాను. వారి గౌరవం, వారి అభిమానం ఇతరులకు ఉదాహరణగా నిలుస్తుంది. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!.

వీరి వివాహం మేజర్ సయ్యద్ సయీద్ అహ్మద్ గారి పుత్రిక అమతుల్ కాఫిగారితో జరిగినది. అమతుల్ కాఫి గారు డా॥ మీర్ ముహమ్మద్ ఇస్మాయిల్ గారి కుమార్తె కూతురు. మూడవ ఖలీఫా గారు వారి వివాహం జరుపించిరి.వీరికి 5గురు సంతానం. ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు. వారి చిన్న కూతురు వఖ్ఫే నౌలో గలదు, రివ్యూయూ ఆఫ్ రిలీజియన్‌లో ఎంతో ఉత్సాహముగా సేవలందిస్తున్నది. మరొక కుమార్తె డా॥ ఫరహ్ గారు డా॥ హిమాద్ గారి శ్రీమతిగా ఇక్కడ లండన్‌లోనే నివాసం ఉంటున్నారు. లజ్నా ఇమాఅల్లాహ్‌లో వివిధ శాఖలో ఎన్నో విధాలుగా సేవలందిస్తున్నారు.

ఇక్కడ వారి చెల్లెలు అమతుల్ హయ్యి సాహిబా గారు డాక్టర్ హామిదుల్లా ఖాన్ గారి శ్రీమతిగా జమాఅత్‌కు ఎంతో సేవ చేయుచున్నది. వారు తమ జీవితంను అంకితం చేసుకోవాలని ఎంతో ఉత్సాహం చూపిరి. వారి సామర్థ్యం గూర్చి నాకు తెలిసినందున నేను నా ఖిలాఫత్ ప్రారంభకాలంలో వారి అంకిత దరఖాస్తును స్వీకరించి, వారిని రబ్వాలో నాయిబ్ సదర్ ఉమూమిగా నియమించాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారు ఎంతో ఉత్తమముగా ఆయా బాధ్యతలను వారు నిర్వహించిరి. వారి శ్రీమతి గారు వారిని గూర్చి ఇలా తెల్పిరి: వారు వ్రాసిన జీవిత అంకిత దరఖాస్తును నేను ఆమోదించిన విషయం, మరియు రబ్వాలో ఏ విధముగా బాధ్యతలు నిర్వహించాలి అని నేను సూచించిన మార్గదర్శకాలను కూడ వారికి చదివి వినిపించినట్లు తెల్పిరి. రబ్వా నుండి దూరముగా ఉన్న కాలని వాసులు దూరపు భ్రాంతిలో ఉండేవారు, అందుకే ఆయా కాలని వాసులలో ప్రత్యేకముగా పర్యటించాలని కూడ నేను వారికి సూచించడమైనది. నా సూచన మేరకు వారు తమ జీవిత తుది శ్వాస వరకు ఆయా బాధ్యతలను ఎంతో సవ్యముగా పూర్తి చేయుచు వచ్చిరి. అక్కడి పేద వారు కూడ వారి పట్ల ఎంతో సంతోషంను వ్యక్త పర్చిరి. వారి స్వభావంలోనే వినమ్రత గలదు. సమస్యను త్వరగా అర్థం చేసుకునేవారు. అల్లాహ్ తాలా అనుగ్రహము వలన ఎంతో నేర్పుతో సమస్యలను పరిష్కరించేవారు. సదర్ ఉమూమి గారు కూడ ఇలా వ్రాసిరి, కొన్ని క్లిష్ట సమస్యలు ఎదురైనప్పుడు ఆ సమస్యలను వారికి అప్పగించేవారము, వారు ఆ సమస్యలను ఎంతో చాకచక్యముగా పరిష్కరించేవారు. ఇరు పక్షాల వారు వారి తీర్మాణం పట్ల హర్షం వ్యక్తం చేసేవారు. కొందరు నేరుగా తమ సమస్యలను వారితోనే పరిష్కరింప జేసుకొనుటకు ఉత్సాహం చూపేవారు. ఎందుకనగా వారు ప్రతి ఒక్కరి వాధనను ఆలకించి ఎంతో న్యాయబద్ధముగా తీర్మాణం చేసేవారు. వారి స్వభావంలో ఎంతో మృదుత్వం, ప్రేమ కనిపించేవి. తమ పిల్లలు, ఇతరుల పిల్లలతో ప్రేమగా వ్యవహరించేవారు.

ఖిలాపత్‌తో వారికి చాలా అనుబంధము ఉండేది. వారి అనుబంధము ఇతరులకు ఉదాహరణగా నిలుస్తుంది. ఈ విషయమునే వారి పిల్లలు, వారి శ్రీమతి, వారి మిత్రులు కూడ వ్రాసిరి. అనారోగ్యపు చివరి సమయంలో వారు క్యాన్సర్ రోగులైనందున చాలా బలహీనులైనారు. గత కొద్ది రోజుల క్రితం నేను సూచించినట్లుగా వారి ఆనారోగ్యములో ఏ కొంచం మేరుగు కనిపించిన వారు వెంటనే కార్యలయమునకు వెళ్ళేవారు. కార్యలయము వెళ్ళాలని ఖలీఫా ఆదేశించినందున నేను కార్యలయమునకు వెళ్ళాలి అని తన భార్య మాటలను పట్టించుకోకుండా క్రమముగా కార్యలయమునకు వెళ్ళేవారు. వారు ఆనారోగ్యముగా ఉన్నా కూడ కార్యలయ పనులను వారు చేపట్టేవారు. వారి కుమార్తె ఇట్లు తెల్పిరి, మా తండ్రి గారు ఇక్కడ చికిత్స చేయించుకుంటున్న సమయంలో డాక్టర్ గారు మీకు చాలా భయంకరమైన జబ్బు చేసినది అని హెచ్చరించగా, ఏం పర్వాలేదు అల్లాహ్ తాలా స్వస్థత ఇచ్చును, అతడు కోరుకున్నంతగా నాకు జీవితంను ఇచ్చును. ఈ విషయంలో నాకు ఎలాంటి దిగ్భ్రాంతి లేదని సమాదానం ఇచ్చేవారు. ఆ వైద్యుడు ఆంగ్లేయుడు, కావున ఇలాంటి సమయంలో చాలా మంది దిగ్భ్రాంతికి గురి అవుతుంటారు కాని వీరు మాత్రం ఎంతో ధైర్యముగా ఉన్నారని ఆశ్చర్యపడేవాడు. అదే విధముగా డాక్టర్ నూరి గారు కూడ వారి అనారోగ్యమును గూర్చి ఇలా వ్రాసిరి. వారికి మూడు రకాల జబ్బులు ఉండేవి, ఒకటి డయాబిటిస్, రెండవది హార్ట్ ఎటాక్, మూడవది క్యాన్సర్. కాలేయమునకు సంబంధించిన క్యాన్సర్ వ్యాధి. కాని వారు ఎంతో ధైర్యముతో ఆ వ్యాధులన్నింటిని ఎదుర్కొనిరి. మరల నూరి గారు ఇట్లు వ్రాసిరి. వారు చికిత్స పొందుచున్న సమయంలో వారిలో అనేక సద్గుణాలను చూసు అవకాశం లభించినది. ఏనాడు కూడ వారి నోటి వెంట ఏ విధమైన పిర్యాదు రాలేదు. ఎల్లప్పుడు వారు అల్ హందులిల్లాహ్ నేను క్షేమముగానే యున్నాను అని సమాదానం ఇచ్చేవారు. డాక్టర్ గాని, అతిథులు గాని వారి వద్దకు వచ్చినప్పుడు తన ప్రక్కకు కూర్చొమని సంజ్ఞలతో చెప్పేవారు. ఖమర్ సులైమాన్ గారిట్లు తెల్పిరి, నాలుగవ ఖలీఫా గారు పరమ పదించినప్పుడు నేను లండన్‌కు బయలుదేరాను. వారు నాకు ఒక మూసిన లిఫాపాను ఇచ్చిరి. దానిపై గౌ॥ ఐదవ ఉత్తరాధికారుల గారికి, ఇది నా బైఅత్ సందేశం అని వ్రాసి ఉన్నది. ఎవరు ఖలీఫాగా ఎన్నుకోబడిన కూడ వారి సన్నిదికి ఈ ఉత్తరమును అందించుమని నాకు సూచించిరి. ఖిలాఫత్ వ్యవస్థ సత్యమైనదని, కలకాలం కొనసాగుతుందని వారికి ఒక పటిష్టమైన నమ్మకం ఉండేది. సదర్ ఉమూమి గారు కూడ వారిని గూర్చి ఇలా వ్రాసిరి, వారు ఎన్నో సుగుణాలకు యజమానులు, వారికి అప్పగించిన కార్యమును పూర్తి చేసి దానికి సంబంధించిన నివేదికను సమర్పించునంత వరకు వారికి సంతృప్తి ఉండేది కాదు. అనేకులు వారి సుగుణాలను తెల్పుచూ అనేక ఉత్తరములు వ్రాసిరి. వారందరు వారి వినయ, విధేయతలు, ప్రేమాభిమానాలను గూర్చి, ఖిలాఫత్ పట్ల వారికి గల గౌరవంను గూర్చి వ్రాసిరి. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా! వారి సంతానానికి కూడ వారి సద్గుణాలు అలవర్చుకునే, ఖిలాఫత్‌తో అనుబంధమును పెంచుకొనే అవకాశంను కల్పించుగాకా! (ఆమీన్)

## జీవిత చరిత్ర
## హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు
## హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనచరులు హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు జీవిత చరిత్రలను సమయయానుసారము ప్రస్తావించాలని నన్ను ఆదేశించనైనది. ఆరంభములో నేను పఠించిన సూక్తులలో అనుచరుల గొప్పతనమును అల్లాహ్ తఆలా ప్రస్తావించుచు ఇట్లు నుడివెను.

"ముహాజిర్, అన్సార్‌లలో ముందంజ వేయు మొదటి వారు సత్కర్మలు చేయుచు వారిని అనుసరించువారితో అల్లాహ్ రాజీ పడెను. వారు అతనితో రాజీ పడిరి. వారి కొరకు అతడు పంట కాలువలు ప్రవహించు స్వర్గములను సిద్ధపరచి యున్నాడు. వారందులో శాశ్వతముగా యుందురు. చాలా గొప్ప విజయమిది." (అత్తౌబహ్:100)

"విశ్వాసులలో అల్లాహ్ కొరకు ఏ విషయము కొరకు వాగ్దానము చేసి యుండిరో దానికి సత్యరూపమిచ్చిన పురుషులున్నారు. వారిలో తన మొక్కుబడిని చెల్లించినవాడు కూడ యున్నాడు. వారిలో ఇంత వరకు ఎదురు చూచుచున్నవాడు కూడ యున్నాడు. వారు తమ నడవడిలో ఎట్టి మార్పు చేయలేదు." (అహ్‌జాబ్:24)

అనుచరుల గొప్ప స్థాయిని వివరించుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"గౌ॥ అనుచరులు ఒక పవిత్ర సమూహాము. వారు తమ ప్రవక్త నుండి ఎన్నడు దూరము కాలేదు. వారి సల్లల్లాహు అలైహి వసల్లం మార్గములో ప్రాణమిచ్చుటకు కూడ వారు వెనుకాడేవారు కాదు. వారి గురించి مِنۡهُمۡ مَّنۡ قَضٰى نَحۡبَهٗ وَمِنۡهُمۡ مَّنۡ يَّنۡتَظِرُ అని వచ్చెను. అనగా కొందరు తమ హక్కును చెల్లించినారు, మరి కొందరు మేము కూడ ఇదే మార్గములో ప్రాణ త్యాగము చేయాలని నిరీక్షించుచున్నారు. అనుచరులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ఉజ్వల సాక్ష్యులైనందున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, గొప్పతనము తెలియును. .... అనుచరులను గౌరవించిన వారే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిజముగా గౌరవించును. అనుచరులను గౌరవించని వారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అసలే గౌరవించరు. నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించుచున్నాని ప్రకటించు వ్యక్తి అసత్యుడు. ఎందుకనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించు వ్యక్తి అనుచరులను ద్వేషించలేదు".

(అల్ హకమ్ సంపుటి 8 నం.8 దివి:24 ఫిబ్రవరి 1904 పుట 2)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరొక్క సారి తనను పోలిన వ్యక్తి రూపంలో అవతరించుదురని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో నుడివెను. ఈ విధముగా తరువాత వచ్చే వారెంతో అదృష్టవంతులు. ఎందుకనగా వారిని పోలిన ఇమామ్ మహ్దీ, వాగ్దత్త మసీహ్‌ని దర్శించి, వారి హస్తమున బైఅత్ చేయు అనుగ్రహము లభించిన వారికి కూడ అనుచరుల స్థాయి నొసంగబడెను. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను.

వ ఆఖరీన మినుహుం యల్‌హఖూ బిహిం, వహువల్ అజీజుల్ హకీం (అల్ జుమా:4)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఈ సూక్తి అసలు భావమేమనగా ప్రజలు విద్య, విజ్ఞానమును పూర్తిగా కోల్పోయిన సమయములో అల్లాహ్‌యే ప్రవక్తను పంపెను. అప్పుడు ఆత్మ సంపూర్ణతకు అవసరమున్న విజ్ఞాన, ధార్మిక విద్యలు, విద్యా, ఆచరణలో మానవ మనసులు పరిపూర్ణమగు విద్యలు అదృశ్యమయ్యెను. ప్రజలు మార్గ భ్రష్టులైరి. అనగా అల్లాహ్, అతని సత్పథము నుండి చాలా దూరము వెళ్ళిపోయిరి. అటువంటి సమయములో అల్లాహ్ తఆలా తన నిరక్షరాస్యులైన ప్రవక్తను పంపెను. ఆ ప్రవక్త అనుచరుల మనసులను పవిత్రము చేసెను. ఇస్లాం శాసన విద్య, విజ్ఞానముతో వారిని పూరించిరి. అనగా సంకేతములు, మహిమలతో వారిని సంపూర్ణ నమ్మకము వరకు చేర్చిరి. దైవ గుర్తింపుతో వారి హృదయములను ప్రకాశవంతము చేసిరి. అనంతరం ఇట్లనిరి. ఒక పక్షము తుది కాలములో ప్రత్యక్ష్యమగును. వారు కూడ మొదట అంధకారము, దుర్మార్గములో పడి యుందురు. విద్య, విజ్ఞానము, నమ్మకము కోల్పోవుదురు. అప్పుడు అల్లాహ్ వారిని కూడ అనుచరుల రూపంలో అనుగ్రహించును. అనగా అనుచరులు రజి. దర్శించినదే వారికి దర్శింపజేయబడును. తుదకు వారి వినమ్రత, నమ్మకము కూడ అనుచరుల వినమ్రత, నమ్మకము వలె అగును. .... ఈ సూక్తి అర్థమేమనగా ఘోర దుర్మార్గము తరువాత సన్మార్గము, విజ్ఞానము పొందువారు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలు, శుభములను దర్శించిన వారు రెండు పక్షములు మాత్రమే గలవు. ఒకరు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ కంటే ముందు ఘోర అంధకారములో పడియున్న ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు రజి. అనంతరం వారు అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రవక్త కాలము పొందిరి. మహిమలను తమ కనులతో దర్శించిరి. భవిష్యవాణీలను తిలకించిరి. ఆ నమ్మకము వారిలో ఒక మార్పును సృష్టించెను. తద్వారా వారు ఒక ఆత్మ వలె మారిరి. రెండవ పక్షము పై సూక్తి అనుసారము అనుచరుల రూపంలో యున్న వాగ్దత్త మసీహ్ పక్షము. ఎందుకనగా ఈ పక్షము కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల వలె మహిమలను దర్శించునట్టిది. అంధకారము, దుర్మార్గము తరువాత సన్మార్గము పొందునట్టిది. ఆఖరీన మిన్‌హుమ్ సూక్తిలో ఈ పక్షము కూడ మిన్‌హుమ్ ధనముతో అనగా అనుచరుల పోలిక వరము నుండి భాగము నొసంగబడెను. ఇందులో గల సంజ్ఞ ఏమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు మహిమలను దర్శించి, భవిష్యవాణీలను తిలకించినట్లే వీరు కూడ దర్శింతురు".

(అయ్యాముస్సులహ్ – తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 3 పుట 128,129)

ఇటువంటి అదృష్టవంతులైన వ్యక్తుల గురించే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం اصحابی کالنجوم فبایھم اقتدیتم اھتدیتم (మిష్కాత్ కితాబుల్ మనాఖిబ్) అనగా నా అనుచరులు నక్షత్రముల వలె యున్నారు. మీరెవరినా అనుసరించినా సన్మార్గ గోపురమునకు చేరుదురని అనిరి. ఇంతకు ముందు చెప్పినట్లు మొదటి కాలము, ద్వితీయ కాలమునకు చెందిన ఈ గొప్ప స్థాయి గల అనుచరులను వరుసగా సయ్యద్నా హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు, హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు గురించి అల్లాహ్ తఆలా అనుగ్రహముతో ప్రస్తావింతును ఇన్షాఅల్లాహ్.

(1)

ఆలస్యముగా వచ్చి కూడ ఎన్నో రకాలుగా ముందుకు వెళ్లిపోయిన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అదృష్ట అనుచరులలో ఒకరు హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు. ఈ విధముగా ఇస్లాం చరిత్రలో వారొక గొప్ప స్థాయికి చేరిరి. హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు అసలు పేరు అబ్దుష్షమ్స్. వారు విశ్వసించినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పేరు అబ్దుర్రహ్మాన్ అని పెట్టిరి. కథనము ప్రకారము పిల్లులను పోషించుటలో వారు ఆసక్తి కలిగియుండిరి. పిల్లిని అరబ్బీలో హిరతున్ అంటారు. అందుకే వారి మారు పేరు అబూహురైరహ్ (పిల్లుల తండ్రి) అని మారిపోయినది. కనుక వారు అబూహురైరహ్ అను పేరుతోనే గుర్తించబడిరి. వీరు యమన్‌లోని దౌసి జాతీయులు. దౌసి జాతి నుండి మొదటగా ఇస్లాంలో చేరిన హజ్రత్ తుఫైల్ బిన్ అమర్ అద్దౌసి ప్రచారముతో దౌసి జాతిలోని చాలా మంది ఇస్లాంను స్వీకరించిరి. వీరిలో హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు కూడ ఇస్లాంను స్వీకరించు అనుగ్రహము పొందిరి.

(అల్ అసాబహ్ సంపుటి 3 పుట 236)

ప్రవక్త ప్రస్థానము కంటే ముందే వారు ఇస్లాంలో చేరిరి. కాని మదీనా ప్రస్థానము తరువాతనే అనగా బదర్, ఉహద్, అహ్జాబ్ మొ॥ యుద్ధముల తరువాత హిజ్రి 6వ సం॥ చివరలో లేదా హిజ్రి 7వ సం॥ ఆరంభములో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో భేటి అయిరి. ఈ విధముగా సుమారు

మూడు సం॥ల వరకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సహవాసము లభించినది. కాని ఈ కొద్ది సం॥లలోనే వారు అతి తక్కువ మంది పొందిన విశ్వాస, విజ్ఞాన స్థాయిని పొందిరి.

తాము మదీనా వైపు ప్రస్థానము చేయు స్థితిని వారిట్లు తెలిపిరి.

"(మేము మదీనా చేరినప్పుడు) ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ వెళ్లిపోయిరి. నేను అదే సమయమున మదీనా చేరుకున్నాను. ఫజ్ర్ నమాజ్ సబా బిన్ అర్ఫ (రజియల్లాహు అన్హు) నాయకత్వములో చదివినాను. వారిని (మదీనాలో) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమీర్‌గా నియమించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖైబర్ వెళ్లినారని దౌసి వలసదారులకు తెలిసినప్పుడు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరిగి వచ్చేంత వరకు నిరీక్షించే బదులు ఖైబర్ చేరి వారి సేవలో హాజరు కావాలని నిర్ణయించిరి. హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఖైబర్ చేరి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించి బైఅత్ చేయు సత్కారము పొందిరి. ఖైబర్ యుద్ధములో పాల్గొనుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దౌసి వలసదారులకు అనుమతినిచ్చిరి. ఈ విధముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి మొదటి యుద్ధములో పాల్గొను అనుగ్రహము లభించినది." (సహీ బుఖారి సంపుటి 2 పుట 604)

ఖైబర్ యుద్ధము నుండి తిరిగి వచ్చిన తరువాత వారు మదీనాలో శాశ్వతవముగా నివాసము ఏర్పరచుకొనిరి. తద్వారా వారు ముహాజిర్ల కోవలోకి చేరిరి.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానము

ప్రపంచ నాయకులు హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సేవలో హాజరైనప్పటి నుండి వారు పరమపదించే వరకు గల కాలమే హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు మొత్తం జీవిత నిధి. వారు స్వయముగా ఇట్లు తెలిపిరి. చాలా కాలము తరువాత విశ్వసించినందున వారి తలుపును వీడి పోనని నేను నిర్ణయించుకొంటిని. కనుక వారు దివారాత్రులు మస్జిద్‌లోనే యుండేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదో ఒక విషయము చెప్పగా నేను వినకుండా యుండకూడదనే వారు బయటికి పోవుటను ఇష్టపడేవారు కాదు. అందుకే మూడు సం॥ల కాలము వారి సహవాసములో గడిపి అంత కంటే ఎక్కువ కాలము గడిపిన వారి కంటే ఎక్కువ హదీసులు ఉల్లేఖించిరి.

"వారి ఒక సోదరులు ఒక సారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఇట్లు ఫిర్యాదు చేసెను. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూహురైరహ్ పొద్దంతా ఇక్కడే పడియుంటాడు. ఏదో ఒక పని చేయాలని మీరు ఇతన్ని ఆదేశించండి. వారిట్లు బదులిచ్చిరి. ఒక్కో సారి అల్లాహ్ తఆలా ఇతరుల కారణముగా కూడ ఆహారము నొసంగును. నీకేమి తెలుసు. ఇతని వలన అల్లాహ్ తఆలా నీకు ఆహారము నొసంగుచున్నాడు కావచ్చును".

(తఫ్సీరె కబీర్ విశ్లేషణ అల్‌బఖరహ్ అధ్యాయము సూక్తి 274)

ప్రయాణం లేదా నగరంలో యున్నా, విడిగా లేదా కలిసి యున్నా, హజ్ లేదా యుద్ధములో యున్నా అనుక్షణం వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆస్థానములో యుండి అధికాధికముగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రయోజనము పొందాలని ప్రయత్నించేవారు. వారిట్లనిరి. "ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దర్శించుట నా ఆత్మకు శాంతిని కలిగించేది." (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్).

ఇంకను వారిట్లనేవారు. ఓ రసూలుల్లాహ్ మిమ్ములను దర్శించడంతో నాకు మనశ్శాంతి లభించును.

(ముస్నద్ అహ్మద్ సంపుటి 2 పుట 493).

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ఉపదేశము, కార్యమును ఎంతో శ్రద్ధతో చూచి, గుర్తు పెట్టుకునేవారు. విద్యా, విజ్ఞాన చెలిమతో అధికాధికముగా పరిపూర్ణులయ్యేవారు. పవిత్ర సమూహము అస్‌హాబుస్సుఫ్ఫ అనగా మస్జిదులోనే యుండే నిరుపేదలలో చేరి ఒక రకంగా సాధువులుగా మారిపోయిరి.

అస్‌హాబుస్సుఫ్ఫలో ప్రవేశము

అస్‌హాబుస్సుఫ్ఫ అనగా కొందరు అనుచరులు ప్రాపంచిక కార్యములను వీడి మస్జిద్ నబ్విలో తూర్పు వైపున గల ఒక కప్పు వేయబడిన వరండాలో నివసించుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములతో లబ్ది పొందేవారు. ఈ స్థలము అనుచరుల విద్యాభ్యాసము, శిక్షణ కొరకు పాఠశాలగా ఉపయోగపడేది. ఇందులో ఉపాధ్యాయులుగా స్వయముగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుండిరి. ఇక్కడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు పవిత్ర ఖుర్‌ఆన్, సున్నత్ బోధన పొందేవారు. వీరిలో వలస వచ్చినవారే అధికులు. వీరు బీద జీవితమును గడుపుటకు ప్రాధాన్యతనిచ్చిరి. ఈ అస్‌హాబుస్సుఫ్ఫను అజ్యాఫుల్ ఇస్లాం లేదా ఖుర్రా అని కూడ పిలిచేవారు. వివాహము చేసుకున్న లేదా ఏదేని ఆదాయ మార్గమును అవలంబించిన వ్యక్తి స్వచ్ఛందముగా అస్‌హాబుస్సుఫ్ఫ నుండి బయటికి వెళ్లిపోయేవారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సామాన్యుల పట్ల చాలా శ్రద్ధ చూపేవారు. ధనిక అన్సార్, ముహాజిర్లు కూడ వీరి పట్ల శ్రద్ధ చూపేవారు.

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు కూడ పవిత్ర జమాఅత్ అస్‌హాబుస్సుఫ్ఫలో గడిపిన కాలములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సహవాసముతో అధికాధికముగా ప్రయోజనము పొందిరి. అబూహురైరహ్ ఈ కాలపు ఒక విశ్వాసభరిత సంఘటనను ప్రస్తావించుచుండురు. దీనితో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దూరదృష్టి కాంతి, గొప్ప విశ్వాస పూరిత మహిమ కూడ తెలియును. వారిట్లందురు.

"నా స్థితి ఎట్లుండెననగా దేనితోనైనా నా ఆకలి కొంచెం తీర్చుకోగానే నేను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరయ్యేవాడిని. నేనెన్నడు రుచికరమైన ఆహారము భుజించలేదు, అందమైన దుస్తులు ధరించలేదు, నాకే సేవకుడు లేకుండెను. నాకు ఆకలి ఎక్కడ అయినప్పుడు ఎవరినో ఒకరిని ఖుర్‌ఆన్ సూక్తి భావము అడిగేవాడిని. వాస్తవానికి దాని భావము నాకు బాగుగా తెలిసియుండేది. కాని ఇలా అతడు నా గురించి ఆలోచించి ఏదో తినిపించునని భావించేవాడిని. ఒక రోజు ఇదే స్థితిలో యుండగా హజ్రత్ అబూబకర్ రజి. నా సమీపము నుండి వెళ్లుచుండిరి. నేను వారితో పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ఒక సూక్తి భావము అడిగినాను. తద్వారా వెంట రమ్మని నాకు ఏమైనా తినిపింతురని నా ఉద్దేశముండెను. కాని వారు నన్ను వెంట తీసుకెళ్లకుండానే వెళ్లిపోయిరి. వారి తరువాత హజ్రత్ ఉమర్ రజి. వెళ్లిరి. వారు కూడ అలాగే చేసిరి. ఇంతలోనే మస్జిద్‌లో ఒక వైపు ఒక కటికి తెరుచుకున్నది. నా ముఖమును చూచి వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఆకలిని గమనించిరి. అబూహురైరహ్! అని పిలిచిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను వచ్చినానని అన్నాను. వారితో నేను వారింటికి చేరుకున్నాను. అక్కడ ఒక కటోరాలో పాలు యున్నట్లు వారు చూచి ఇదెక్కడి నుండి వచ్చినవని అడిగిరి. ఫలానా వ్యక్తి మీ కొరకు పంపినాడని సమాధానము వచ్చినది. అబూహురైరహ్! అహ్లె సుఫ్ఫ దగ్గరికి వెళ్లి అందరిని పిలుచుకొని రమ్మని నన్ను ఆదేశించిరి. అప్పుడు మస్జిద్‌లో ఏడుగురు వ్యక్తులుండిరి. అప్పుడు రూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ (అస్‌హాబుస్సుఫ్ఫ) వ్యక్తులను పిలవడం నాకు నచ్చలేదు. ఈ పాలు నాకు లభించును, వాటిని త్రాగడంతో నాకు కొంత శక్తి వచ్చును, ఈ కొద్ది పాటి పాలు వీరందరికి ఎలా సరిపోవునని నేను భావించితిని. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమును పాటించుచు అహ్లె సుఫ్ఫ వద్దకు వచ్చి మిమ్ములను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పిలిచినారని చెప్పినాను. అహ్లె సుఫ్ఫ అందరు హాజరైనారు. వారందరు కూర్చున్న తరువాత అబూహురైరహ్ ఈ కటోరా తీసుకొని వరుసగా ఒక్కొక్కరికి పాలు త్రాగించుమని అనిరి. నేను వరుసగా ఒక్కొక్కరికి పాలు త్రాగించడం మొదలు పెట్టినాను. వారిలోని ప్రతి ఒక్క వ్యక్తి పుష్టిగా త్రాగెను. వారు చిరునవ్వుతో తల పైకి లేపి ఇక నేను నువ్వు మాత్రమే మిగిలినామని అనిరి. అవును ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అని నేనన్నాను. సరే ఇక నీవు త్రాగమని వారనిరి. నేను త్రాగగా ఇంకా త్రాగమని వారు నాతో అనిరి. నేను మరల త్రాగినాను. వారు నన్ను మరల త్రాగమన్నారు. నేను త్రాగినాను. ఇలా వారు అనుచుండగా నేను త్రాగుతూ పోయినాను. తుదకు ఓ రసూలుల్లాహ్ మిమ్ములను సత్యముతో పంపిన అల్లాహ్ ప్రమాణముగా మరింత త్రాగే అవకాశము లేదని నేను వేడుకున్నాను. అనంతరం మిగిలిన ఆ పాలను వారు తీసుకొని త్రాగిరి". (తిర్మిజి)

(రాబోవు సంచికలో)

ఇస్లాం స్థాపకుడైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా కేవలం ముసల్మానులతోనే ప్రేమాభిమానాలతో వ్యవహరిస్తూ, వారిపట్లనే సానుభూతిని కనబర్చమని ఈ ప్రపంచమునకు పంపలేదు. వారి(స)ని ప్రపంచములో గల వివిధ ధార్మికులందరిపై, వివిధ సిద్ధాంతాలను నమ్మువారిపై కరుణామయుడిగా పంపడమైనది. సారాంశమేమనగా ఏ వ్యక్తిగాని, ఏ జాతిగాని దేవునిపై గుత్తాధిపత్యాన్ని కల్గి యున్నాయని వాగ్దానం చేయలేరని పవిత్ర ఖుర్ఆన్‌లోని ప్రారంభపు సూక్తులు సాక్ష్యమిస్తున్నాయి. ఎందుకనగా అతడు మానవులందరి ఆరాధ్య దైవము. అంతేగాకా తాను అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తినని ప్రకటించుకొని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రపంచ మానవజాతి శాంతి, సామరస్యతలకు, ప్రేమాభిమానాలకు మూల చెలిమగా అవతరింప జేసినాడు. వారు ఏ ధర్మమునకు చెందిన వారైనను, ఏ జాతికి చెందిన వారైనను, వారు ఏ రూపంలో ఉన్నను ఆ ప్రవక్త నుండి ప్రయోజనం పొందెదరు. ఇవే ఇస్లాం ప్రాథమిక సిద్ధాంతములు అయినపుడు స్వచ్ఛమైన ముస్లింలు దేవుని ప్రాణకోటిపై బలవంతము, దౌర్జన్యము, అన్యాయం ఏ విధముగా చేయగలరు?. స్వచ్ఛమైన ముస్లింలు ఇతరులకు కష్టాన్ని కల్గించాలని, చెడును తలపెట్టాలని ఎన్నడు ఆలోచించరు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: ఈ నిష్కల్మశమైన బోధనల వలనే జమాఅత్ అహ్మదియ్య అందరిని ప్రేమించు- ఎవ్వరిని ద్వేషించకు అనే ప్రేమ పూర్వక సందేశాన్ని ప్రపంచములో వ్యాపింపజేస్తుంది. ఈ నిష్కల్మశమైన బోధనల వలనే అహ్మదియ్య జమాఅత్ ఇతరుల పట్ల ద్వేషంను ప్రదర్శించదు. వాస్తవానికి ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం శాంతి స్థాపనకు కావలసిన ప్రాథమిక విధానాలను ఒకే మాటలో తెల్పిరి. వారి పదం ఎంతో సాధారణముగా యున్నను, దాని వైభవం కూడ అంతే గొప్పగా యుండును. వారు ఆ విధానాన్ని ఈ విధముగా తెల్పిరి, "మనము మన కోసం ఇష్టపడు వాటినే ఇతరుల కోసం ఇష్టపడాలి".

ఇక్కడ తలెత్తు ప్రశ్న ఏమిటనగా మనం మన జీవితంలో ఏమి కోరుకుంటాము?. మనము కష్టాలను, అవమానాలను కోరుకుంటామా?. మనము అన్యాయమును కోరుకుంటామా?. మనతో కఠినముగా, క్రూరముగా వ్యవహరించాలని మనము కోరుకుంటామా?. మనము పేదరికాన్ని కోరుకుంటామా?. రాత్రింభవళ్ళు ఆకలి, దప్పికలతో ఉండడంను కోరుకుంటామా?. మన పిల్లలు విషజ్వారాలకు గురి కావాలని, వారికి విద్యా వివేకంలు అందకూడదని, ఎల్లప్పుడు ఏదో ఒక సమస్యతో సతమతం కావాలని కోరుకుంటామా?. నిజానికి ఏ సాధారణ వ్యక్తి కూడ పై వాటిలో ఏ ఒక్క దానిని కోరుకోడు. కావున ముసల్మానులమైన మనము కేవలం మన వారికే కాకుండా ఇతరులకు కూడ సంతోషమును అందించాలని కోరుకోవలెను. మనం మన హృదయాలను మానజాతి శ్రేయస్సు కొరకు తెరచి ఉంచవలెను. మనము ఇతరుల బాధలను, దు:ఖాలను మన బాధలుగా, దు:ఖాలుగా భావించుకోవలెను. ఇతరుల హక్కులను చెల్లించడం, వారి శ్రేయస్సును కోరుకోవడం, వారి మంచిని ఆశించడం, వారు కష్టాలలో ఉన్నప్పుడు వారు ఏ ధర్మానికి చెందిన వారు, వారు ఏ వర్గానికి చెందిన వారు అని ఆలోచించకుండా వారికి సహాయంను అందించి ఆదుకోవడం ప్రతి ముసల్మాను యొక్క బాధ్యత.

కొన్ని సందర్భాలలో ప్రజల మధ్య తగాదులు ఏర్పడు పరిస్థితులు నెలకొంటాయి. మానవ స్వభావం అన్ని విషయాలలో ఒకేలా స్పందించదు. కావున అప్పుడప్పుడు కొన్ని విషయాలలో కొందరిలో భేదాభిప్రాయాలు వస్తూనే ఉంటాయి. కాని ఆ విభేధాలను పరిస్కరించుటకు కావలసిన ఆయుధం ఇతరులపై మన ఆధిపత్యంను చెలాయించకుండా న్యాయ బద్ధముగా, నిజాయితిగా వ్యవహరించడం. ఏ సమస్యనైన దూరం చేయుటకు సరైన ప్రామాణికం న్యాయబద్ధముగా నడుచుకోవడం. ఒకవేళ వ్యక్తులు న్యాయబద్ధముగా, సత్ప్రవర్తనను కల్గి యుండనిచో ఆయా సమస్యలు, బాధలు సద్దుమనుగుటకు బదులు మితి మీరిపోవును. ఫలితముగా శాంతికి బదులు అశాంతి, అన్యాయం శత్రుత్వం పెరిగిపోవును.

మొత్తానికి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల న్యాయాన్ని పాటిస్తూ, ఇతరులతో సత్ప్రవర్తనగా నడుచుకొమ్మని ముస్లింలను ఆదేశించడం జరిగినది. పవిత్ర ఖుర్ఆన్‌లో అన్నిసా అధ్యాయపు 136వ సూక్తిలో న్యాయబద్ధతకు కావలసిన ఉన్నత ప్రామాణికమును గూర్చి బోధించడం జరిగినది. అందుకే నిజాయితి కోసం ఒక స్వచ్ఛమైన ముస్లిం తన వ్యక్తి గత ఆవశ్యకతలన్నింటిని విడనాడాలని పవిత్ర ఖుర్ఆన్ ఆశిస్తుంది. అంతేగాకా ముస్లింలు తమ ప్రయోజనాలను, బంధూ ప్రీతిని వీడి కేవలం అల్లాహ్ ప్రీతి కోసం సాక్ష్యమును ఇవ్వుమని ఆదేశించడమైనది. వీటినన్నింటిని మించి న్యాయమును స్థిరపర్చుట కొరకు ఒకవేళ మానవుడు తన మనస్సాక్షికి భిన్నముగా, తమ తల్లి దండ్రులకు, బంధు మిత్రులకు వ్యతిరేకముగా సాక్ష్యమివ్వలసి వచ్చినను సంతోషముతో సాక్ష్యమివ్వ వలెనని ఆజ్ఞాపించడం జరిగినది.

హుజూర్ అన్వర్ మరల ఇలా ప్రసంగించిరి: ఒక మానవుడు ఎల్లప్పుడు నిజాయితికి కట్టుబడి ఉండుటకు ప్రాముఖ్యత నివ్వాలని ఇస్లాం బోధిస్తుంది. అందుకే ఏ మానవుడు కూడ సత్యాన్ని దాచిపెట్టుటకు మరియు అసత్య సాక్ష్యాన్నిచ్చుటకు ప్రయత్నించరాదు. మానవుడు ఏనాడు తన మనోవాంచలను అనుసరించరాదు. ఎందుకనగా వాటివలన అసూయ, శత్రుత్వం జనించును. ఫలితముగా వాస్తవాల నుండి దూరమగును. ఈ సువర్ణ సూత్రాలే నేడు ప్రపంచ సమస్యలను పరిష్కరించుటకు, అన్ని రకాల విద్వేశాలను దూరం చేయుచూ శాంతియుత వాతవరణంను నెలకొల్పుటకు, పరస్పర గౌరవ మర్యాదలను కాపాడుటకు దోహద పడుతాయి.

పవిత్ర ఖుర్ఆన్ లోని అన్నహల్ అధ్యాయపు 91వ సూక్తిలో అల్లాహ్ తాలా ముసల్మానులను ఈ విధముగా ఆదేశించెను: కేవలం సత్యాన్ని పలుకుచు, న్యాయాన్ని కాపాడటమే కాకుండా ఇతరులకు ఉపకారం చేయుము. ఇవే పవిత్ర ఖుర్ఆన్ యొక్క చివరి ఆదేశాలు కావు. ఎందుకనగా ఒక వ్యక్తి సాటి వారికి ఉపకారం చేసినచో అందుకు ప్రతిఫలముగా ఏదో ఒకటి తప్పక ఆశించును, లేదా తాను చేసిన ఉపకారమును పదే పదే గుర్తుచేసుకొనును. అందుకే ఉపకారమును కూడ తన బంధుమిత్రులకు చేసినట్లుగా చేయవలెనని పవిత్ర ఖుర్ఆన్ బోధిస్తున్నది. అనగా, ఒక వ్యక్తి ఇతరులతో తన ప్రాణ మిత్రులతో, రక్త సంబంధీకులతో వ్యవహరించినట్లుగా ప్రేమానురాగాలతో, అప్యాయత అనుబంధాలతో వ్యవహరించవలెను. ఒక తల్లి తన సంతానం కోసం ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిర్వార్యాముగా సేవచేయునో, అదే విధముగా ఇతరులకు సేవలందించుటకు సిద్ధముగా ఉండవలెను.

ఇస్లాం ముసల్మానులలో నిస్వార్థం, సత్కార్యపు లక్షణములను పునరుద్ధరింప జేస్తుంది. మానవ సేవ కోసం తమ హృదయాలను విశాలం చేసుకొనుమని ఆదేశిస్తుంది. ఒకవేళ మనము ఈ సువర్ణ సూత్రాలను ఆచరించడం ప్రారంభించినచో మన చుట్టు ప్రక్కల ఉన్న విద్వేషపు గోడలను కూల్చి వేయవచ్చును. ఫలితముగా మానవ సమాజంలో విభేదాలు సృష్టించు మూలకాలన్ని అంతమొందును. మానవ సమాజంలో వ్యక్తి గత స్థాయి నుండి అంతర్జాతీయ్య స్థాయి వరకు శాంతిని స్థిరపర్చుటకు కావలసిన సాధనం ఈ సూత్రాలే. (రాభోవు సంచికలో చదువుము)

( ఆధారం: బదర్ వార పత్రిక ఉర్దూ, జనవరి 19, 2017)

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 13 JUL 2017 Issue No. 28

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

**కెనడాలోని వాన్ పట్టణములో శాంతి సదస్సు నిర్వాహణ:**

**హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన భాగస్వామ్యం మరియు విజ్ఞానవంతమైన ప్రసంగము.**

**వాన్ పట్టణపు మేయర్ గౌ॥ మారిజియో బెవిలక్వా, మాజి పార్లమెంట్ సభ్యులు గౌ॥ డిబ్రాషిలిట్, కౌన్సిలర్ సిటి ఆఫ్ వాన్ గౌ॥ మెరిలిన్ లిఫ్రిటి గార్ల ఉపన్యాసములు.**

( తరువాయి భాగం)

హుజూర్ అన్వర్ తమ ప్రసంగమును బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం తో ప్రారంభించిరి. ఆ తరువాత హుజూర్ అన్వర్ ఈ విధముగా ప్రసంగించిరి. గౌరవనీయులైన అతిథులందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వభర్‌ఖాతహు.

మీ అందరిపై అల్లాహ్ తాలా యొక్క కరుణ, శుభములు వర్షించు గాకా!. మీరందరు మా ఆహ్వానమును స్వీకరించి ఎంతో అభిమానంతో ఇక్కడికి వచ్చినందుకు ముందుగా నేను మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

ఆ తరువాత హుజూర్ గారు ఇలా తెల్పిరి: ఇస్లాం వర్గాలలో అహ్మదియ్య జమాఅత్ ఒక వర్గముగా చెప్పుకోవచ్చును. ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం 1400 సంవత్సరాలకు పూర్వం చేసిన ఒక భవిష్యవాణి ప్రకారముగా ఈ అహ్మదియ్య జమాఅత్ స్థాపించబడినది. అందువలనే ఈ వర్గీయులు ఇతర ముస్లిం వర్గీయుల కన్న ఒక ప్రత్యేకతను సంతరించుకొని యున్నారు. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలు అనేక వర్గాలలో విడిపోవుదురని నిశ్చయముగా తెల్పినారు, కాని ఆయా వర్గాలలో ఏ ఒక్క వర్గపు ప్రత్యేకతను గూర్చి చర్చించలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ భవిష్యవాణిలో ఒక విపత్తు కాలమును గూర్చి అనగా ముస్లింలు ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను మరిచిపోవుదురు. వారి ఆచరణలు ధార్మికతకు కట్టుబడి ఉండవని తెల్పుచూ అట్టి ఆధ్యాత్మిక అంధాకార కాలములో అల్లాహ్ తాలా ఒక వ్యక్తిని వాగ్దాత మసీహ్‌గా, వాగ్దాత ఇమాంగా అవతరింప జేయును, అతడే ప్రపంచమంతట శాంతి ప్రధమైన ఇస్లాం బోధనలను వ్యాపింపజేస్తూ ఇస్లాం ఘనతను ప్రకాశింపజేయునని శుభవార్త నందించిరి.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: మా అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారే ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం వాగ్దాత మసీహ్‌గా, వాగ్దాత ఇమాంగా అవతరించారని అహ్మదీయులమైన మేము విశ్వాసిస్తాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితంలో స్వచ్ఛమైన ఇస్లాం బోధనల పైన అవగాహనను పెంచుతూ ఇస్లాం యొక్క వాస్తవికతను ప్రపంచమంత వ్యాపింపజేసినారు.

కావున అన్నింటికన్న ముందుగా నేను మీకు తెల్పునదేమనగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఏదేని నవీన సిద్ధాంతాలను కల్గిన లేదా నూతన ఇస్లాంను ప్రవేశపెట్టు వర్గం కాదని గ్రహించగలరు. మేము కేవలం పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను మాత్రమే ఆచరించు వారలము. ఆ విశిష్టమైన బోధనలను ఒకవేళ రెండు పదాలలో చెప్పదలచినచో ఆ పదాలు ఈ విధముగా ఉండును. ఒకటి మన సృష్టి కర్తను ప్రేమిస్తూ అతని హక్కులను చెల్లించడం, రెండవది అతని ప్రాణులను ప్రేమిస్తూ ఆయా ప్రాణుల హక్కులను నెరవేర్చడం.

దేవుని ప్రాణుల పట్ల ప్రత్యేకించి ప్రాణకోటిలో అత్యుత్తముదైన మానవుల పట్ల ప్రేమాభిమానాలను కురిపిస్తూ, వారి పట్ల సానుభూతి చూపమని ముసల్మానులకు బోధించడమైనది. అదే విధముగా అహ్మదీయులమైన మేము శాంతియుత వాతవరణంను నెలకొల్పు ముస్లిములమని, ఇతర ధర్మాల వారితో, ఇతర వర్గాల వారితో సన్నిహిత భావాలతో, ప్రేమానురాగాలతో సత్సంబంధాలను కొనసాగించుటకు ప్రయత్నిస్తున్నామనే విషయం వాస్తవమని చెప్పుకోవచ్చును. అంత మాత్రమున మేము ఏదో ఇస్లాం నుండి వైదొల్గినట్లు గాని, లేదా ఇస్లాం బోధనలలో ఏదేని మార్పులు చేర్పులు చేశామని గాని దీని అర్థం కాదు. కేవలం మేము స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ఆచరించడమే ఈ మా ప్రయత్నానికి మూల కారణం. నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ హక్కులను మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చుడమే ఇస్లాం ప్రాథమిక సిద్ధాంతాల పునాది.

ముసల్మానులను ఈ రెండు ప్రాథమిక సిద్ధాంతాలను ఏ విధముగా ఆచరించి చూపమని పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశించినదో దానిని గూర్చి మీకు విడమర్చి చెప్పెదను. పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ప్రథమ ఆధ్యాయపు ప్రథమ సూక్తిలోనే ఈ విధముగా తెలుపడమైనది, అపార దయామయుడు, అడుగనిదే ఇచ్చువాడు, పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ నామము. రెండవ సూక్తిలో ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. మూడవ సూక్తిలో మరల అపార దయామయుడు, అడుగనిదే ఇచ్చువాడు, పరమ కారుణ్య మూర్తి అని బోధించడమైనది. మొత్తానికి పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ప్రారంభపు సూక్తుల ద్వారనే తెలియు వాస్తవమేమనగా, కేవలం ముసల్మానులే అల్లాహ్ (అపార దయామయుడు, పరమ కారుణ్య మూర్తి) అనుగ్రహములను పొందువారు కాదని, ఇతరులు కూడ పొందుతారని మరియు అతడు సర్వ లోకాల సంరక్షుడై నందున కేవలం ముసల్మానులకే దేవుడు కాకండా క్రైస్తవులకు, యూదులకు, హిందువులకు, సిక్కులకు ఇతర ధర్మాల వారందరికి, వీరందరు కాకుండా చివరికి అతనిని తిరస్కరించు వారికి కూడ అతడే దేవుడని తెలుస్తుంది. అందుకే స్వాభావిక సిద్ధాంతము ప్రకారం అల్లాహ్ తాలా మానవ జాతి మనుగడకు కావలసిన జీవన భృతిని ఏర్పాటు చేసినాడని తెల్పినాడు. తద్వారా అల్లాహ్ కేవలం ముస్లింల ఆరాధ్య దైవమేనని ముస్లింలు ఎక్కడ ప్రకటణ చేయకూడదని, అతడు మానవులందరికి మరియు సకల లోకాల చరాచర జీవులకు కూడ ఆరాధ్య దైవమేనను ఒక సామాజిక హితువును ముసల్మానులందరికి ఇందులో తెల్పబడినది.

ఇదియే గాకా అన్బియా ఆధ్యాములోని 108వ సూక్తిలో కూడ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పెను: (11 వ పేజిలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz